Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక : 266 పేజీలు 8 వెల : 5 మార్చి 01 శనివారం 2025

ఉత్తేజిత దినపత్రిక
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి

పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

టారీఫ్

బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/-

బ్లాక్ & వైట్ పేజి
బ్యాక్ పేజి : 20,000/-
ఇన్నర్ పేజి : 20,000/-
ఫ్రంట్ పేజి : 30,000/-

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

# అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట



## ప్రజల్లోకి బడ్జెట్‌ను తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదే

### చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ

అమరావతి: సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్‌కు రూపకల్పన చేశామని సీఎం చంద్రబాబు అన్నారు. బడ్జెట్ ప్రవేశ పెట్టిన అనంతరం అసెంబ్లీ కమిటీ హాల్‌లో సీఎం చంద్రబాబు అధ్యక్షత టీడీఎల్పీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఇబ్బందికర పరిస్థితుల్లో కూడా ప్రజలకు మంచి బడ్జెట్ అందిస్తున్నామన్నారు. దీనిని ప్రజల్లోకి విస్తతంగా తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదేనని స్పష్టం చేశారు. కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలు సబ్జెక్టుపై అవగాహన పెంచుకోవాలని, వచ్చే ఎన్నికల్లో కూడా టికెట్ దక్కాలంటే ఎమ్మెల్యేల పనితీరులో మార్పు రావాలన్నారు.

మళ్లీ అసెంబ్లీకి రావాలి అనే భావనతో ఎమ్మెల్యేల పనితీరు ఉండాలని సూచించారు. ఎంపీలు, ఎమ్మెల్యేల మధ్య సమన్వయం ఉండాలని.. ఎక్కడా విభేదాలకు తావు లేదని, గ్రూపులు కడితే సహించేది లేదని హెచ్చరించారు.కష్టాల్లో కూడా మంచి బడ్జెట్‌ను ప్రజలకు అందించామని అన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ రూపకల్పన చేసినట్లు చెప్పారు. ఎమ్మెల్యేలు, ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. వైకాపా పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ప్రజలు గుర్తించారన్నారు. ఈ బడ్జెట్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదే అని అన్నారు. కొత్తగా వచ్చిన ఎమ్మెల్యేలు అవగాహన పెంచుకోవాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టికెట్ దక్కాలంటే ఎమ్మెల్యేల పనితీరులో మార్పు రావాలని చెప్పారు. ఆర్థిక కష్టాలు ఉన్నా జాగ్రత్తగా ముందుకు వెళ్తున్నామని వ్యాఖ్యానించారు. పార్టీని ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ కేడర్‌కు చంద్రబాబు కీలక సూచనలు చేశారు. ఈ భేటీకి టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలిచి రావాలనే పట్టుదలతో ఈ రోజు నుంచే కష్టపడి పని చేయాలని కేడర్‌కు సీఎం చంద్రబాబు సూచించారు. నాయకుల పని తీరుపై తాను ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పిస్తున్నానని చెప్పారు. తాను త్వరలో నేతలు, కార్యకర్తలను పిలిపించి ప్రత్యేకంగా మాట్లాడుతానని అన్నారు. కేడర్ పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని సూచించారు. పార్టీని అలా వదిలేస్తే అందరం మునుగుతామని హెచ్చరించారు. అందుకనే పార్టీ కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులపై దృష్టి పెట్టాలని చెప్పారు. అందరినీ కలుపుకొని వెళ్తేనే ముందుకెళ్లగలుగుతామని అన్నారు. దెబ్బతిన్న రోడ్లను రెండు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల గురించి కూడా దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు సూచించారు.



# బడ్జెట్‌లో ఏ రంగానికి న్యాయం జరగలేదు

**సూపర్ సిక్స్‌కు కేటాయింపులు ఏవీ**

**బడ్జెట్ అంతా ఆత్మస్తుతి, పరనిందలా ఉంది**

**బడ్జెట్ కేటాయింపులపై బొత్స తదితరుల పెదవివిరుపు**

**అమరావతి:** బడ్జెలో ఏ రంగానికి న్యాయం జరగలేదని.. అంతా అరకొరకగానే నిధులు కేటాయించారని పై వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ విమర్శించారు. శాసనసభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై వైసీపీ ఎమ్మెల్సీ ఘాటుగా స్పందించారు.సూపర్ సిక్స్‌కు కేటాయింపులు లేవన్నారు. బడ్జెట్ తీవ్ర నిరాశకు గురిచేసిందంటూ బొత్స సత్యనారాయణ స్పందిస్తూ.. బడ్జెట్ అంతా ఆత్మస్తుతి, పరనిందలా ఉందంటూ వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వాన్ని

మిగతా 2లో



2వ

## సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు

ఇతర హామీలకు ఎగగనామం

బడ్జెట్ తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్ షర్మిల



2వ

## పోసానికి 14 రోజుల రిమాండ్

రాజంపేట సబ్‌జైలుకు తరలింపు



2వ

## గత పదేళ్లలో టన్నెల్ ఎందుకు పూర్తి చేయలేదు

హరీష్ రావు అసలు విషయాలు మాట్లాడాలి మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు

# దేశ రక్షణ బాధ్యత యువతీయువకులపైన ఉంది

**దేశ ప్రగతి, రక్షణకు నూతన ఆవిష్కరణలు అవసరం**

**గచ్చిబౌలిలో నేషనల్ సైన్స్‌డే ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**దేశరక్షణలో హైదరాబాద్ కీలకం**



**హైదరాబాద్:** దేశాన్ని రక్షించడంలో హైదరాబాద్ అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు గచ్చిబౌలి స్టేడియంలో శుక్రవారం నేషనల్ సైన్స్ డే ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఎగ్జిబిషన్‌ను కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. డీఆర్‌డీవో, డిఫెన్స్, ఏరోస్పేస్ ఉత్పత్తులకు చెందిన 200 స్టాల్స్ ప్రదర్శించారు. డిఫెన్స్, ఏరోస్పేస్ రంగంలో భారత సామర్థ్యాలను ప్రదర్శించేలా స్టాల్స్ ఏర్పాటు చేశారు. రెండు రోజుల పాటు నేషనల్ సైన్స్ డే ఎగ్జిబిషన్ జరగనుంది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ దేశ రక్షణ బాధ్యత యువతీ యువకులపై ఉందని చెప్పారు. బీడీఎల్, డీఆర్డీఓ, మిదానీ, హెచ్ఏఎల్ వంటి దేశ రక్షణ కోసం రాకెట్లు, మిస్సైల్స్ తయారు చేస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి హైదరాబాద్ నగరం, హైదరాబాద్ చుట్టూ పరిశ్రమలు ఉన్నాయన్నారు. లక్షలాది మంది విద్యార్థులకు దేశభక్తి , దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యతపై వారిలో స్ఫూర్తిని, అవగాహన కల్పించడానికి ఈ ప్రత్యేకమైన ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రతి ఏటా లక్షకుపైగా ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు, ముఖ్యంగా కంప్యూటర్ సైన్స్ చదివి, అమెరికాకు వెళ్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. వారిలో దేశభక్తితో, దేశ రక్షణ ప్రాధాన్యతనలు వివరించడానికి ఈ వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నామని అన్నారు. తెలంగాణ నుంచి కేవలం ఐటీ ప్రొఫెషనల్స్ మాత్రమే అమెరికాకు వెళ్లకుండా, దేశ రక్షణ రంగానికి అవసరమైన సమర్థవంతమైన ఇంజినీర్లు అందించేందుకు ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. దేశ రక్షణ కోసం అవసరమైన ఇంజినీర్లను తయారుచేయడం మరింత ముఖ్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. స్వాతంత్ర్యానికి ముందు, ఆ తర్వాత కూడా హైదరాబాద్‌లో బీడీఎల్, హెచ్ఎచ్ఎల్, మిదాని, డీఆర్‌డీఓ వంటి అనేక సంస్థలు దేశ రక్షణ కోసం ఉత్పత్తి రంగంలో విశేషంగా పని చేస్తున్నాయని తెలిపారు. దేశ రక్షణ రంగానికి హైదరాబాద్, బెంగళూరు ముఖ్య కేంద్రాలుగా ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. గతంలో మీతో చర్చించినట్లుగా హైదరాబాద్-బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రీయల్ కారిడార్‌గా ప్రకటించాలని.. తద్వారా భారీగా పెట్టుబడులు వస్తాయని అన్నారు.

# 'పేదల ముఖాల్లో నవ్వులు చూడాలి.. అప్పుడే మనం పని చేసినట్లు'

**కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువే**

**విభేదాలు అన్నవి ఉత్తిమాటలేనన్న మీనాక్షి**

**లక్నవూలో మీనాక్షిని మర్యాదపూర్వకంగా కలిసిన సీఎం**



2వ

# ముఖ్యమంత్రి మీరా? నేనా?



**ప్రాజెక్టుపై కిషన్‌రెడ్డిని, ప్రధానిని కలిసిన విషయాన్ని గుర్తుచేసిన రేవంత్**

**మెట్రో విస్తరణకు ఐదు కారిడార్ల ప్రతిపాదలను చేశామని వివరణ**

**తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని లేఖలో పేర్కొన్న సీఎం**

హైదరాబాద్:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి 9 పేజీల లేఖ రాశారు. 'తెలంగాణ రాష్ట్రానికి ప్రాజెక్టుల మంజూరులో కేంద్ర క్యాబినెట్ మంత్రిగా మీ బాధ్యతను గుర్తు చేయడం కోసం లేఖ' అని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రాలకు ప్రాజెక్టుల మంజూరులో సీఎం రేవంత్ రెడ్డి అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారన్న వ్యాఖ్యలు పూర్తి బాధ్యతారాహిత్యమని, తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రిగా తెలంగాణకు కిషన్ రెడ్డి ఏం చేశారో చెప్పాలన్నారు. తెలంగాణ అభివృద్ధికి హైదరాబాద్ మెట్రో ఫేజ్, ప్రాంతీయ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్), మూసీ పునరుజ్జీవనం, రీజినల్ రింగ్ రైలు, డ్రైపోర్ట్ ఏపీలోని బందరు సీ పోర్టుకు గ్రీన్ ఫీల్డ్ రహదారి కీలకమని అన్నారు. వాటి నిర్మాణాలకు సంబంధించి అనుమతుల కోసం కేంద్ర ప్రభుత్వ విధివిధానాలను పూర్తిగా పాటిస్తున్నామని తెలిపారు. ఆయా ప్రాజెక్టుల సాధన కోసం ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులతో పాటు మిమ్మల్ని (కిషన్ రెడ్డి) కలిసిన విషయాన్ని గుర్తు చేస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మెట్రో ఫేజ్ -1 69 కి.మీ. నిర్మాణాన్ని ఉమ్మడి రాష్ట్రంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. మెట్రో రాకతో హైదరాబాద్ నగరంలో అభివృద్ధి పరుగులు పెట్టిందని, గత పదేళ్లలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో ఫేజ్-1 ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, సీఎంగా తాను బాధ్యతలు స్వీకరించిన తర్వాత హైదరాబాద్ మెట్రో ఫేజ్-11 ప్రాజెక్టుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించామని తెలిపారు. మెట్రో సేవలను విస్తరించడమే లక్ష్యంగా అయిదు కారిడార్లను ప్రతిపాదించామన్నారు. నాగోల్- రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (36.8 కి.మీ.), రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్ (11.6 3.2.), ఎంజీబీఎస్- చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), మియాపూర్-పటాన్ చెరు (13.4 కి.మీ.), ఎల్‌బీనగర్- హయత్ నగర్ (7.1 కి.మీ.). ఈ ఐదు కారిడార్ల నిర్మాణానికి రూ. 24,269 కోట్లతో ప్రతిపాదనలు ఆమోదించాలని నాటి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీకి (2024, జనవరి 4వ తేదీ) వినతిపత్రం అందజేశామని చెప్పారు.



## అధికారం ఇస్తే.. అభివృద్ధిపై కాక కక్షలపైనే కాంగ్రెస్ పాలన

ఆలయాలకు కేటాయించిన నిధులు రద్దు చేయడం దుర్మార్గం

విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కవిత



## రాష్ట్రంలో అస్తవ్యస్తంగా కాంగ్రెస్ పాలన : కేటీఆర్




2వ

## మూడు రాష్ట్రాల్లో హిమపాతం

మంచుతో కప్పుకుపోయిన రోడ్లు

ఉత్తరాఖండ్‌లో మంచు చరియల కింద 57 మందికార్మికులు



2వ

## కేబీఆర్ పార్కు విస్తరణ పనులపై హైకోర్టులో విచారణ

పిటిషనర్ల వినతి స్వీకరించి తగు నిర్ణయం తీసుకోవాలని ఆదేశం

## బడ్జెట్‌లో ఏ రంగానికి న్యాయం జరగలేదు

తిట్టడం .. ముఖ్యమంత్రిని ఆయన కుమారుడిని పొగుడుకోవడమే కనిపించిందన్నారు. ఈ తరహా సాంప్రదాయం కొనసాగించడం దురదృష్టకరమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై అరకొరగా కేటాయింపులు చేశారని విమర్శించారు. ప్రభుత్వం ప్రజలను వంచించిందని, మోసం చేసిందన్నారు. 18-50 ఏళ్ల మహిళలకు నెలకు 1500 ఇస్తామన్నారని ..ఇందులో ఆ మాటే లేదన్నారు. అలాగే నిరుద్యోగ భృతి ప్రస్తావనే లేదన్నారు. నిరుద్యోగులను ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకానికి సరిపడా నిధులు కేటాయించలేదన్నారు. 81 లక్షల మంది విద్యార్థులు ఉండగా... రూ.12 వేల కోట్లు కావాల్సి వస్తే కేవలం రూ.9400 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. అలాగే 52 లక్షల మంది రైతులకు రైతుభరోసా రూ.20 వేలు ఇచ్చేందుకు రూ.12 వేల కోట్లు కావాల్సి ఉండగా అరకొరగా కేటాయించా రన్నారు. ఉగాది నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం అన్నారని.. కానీ ఆ ఊసే లేదని అన్నారు. గత ప్రభుత్వంలో 3 వేల కోట్లు ధరల స్థిరీకరణ నిధి పెడితే... ఈ బడ్జెట్‌లో రూ.300 కోట్లే పెట్టారన్నారు. జబ్బలు చరచుకోవడం కాదని... ఆచరణలో చూపిస్తామన్నారని...చూపించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు న్యాయం జరిగే బ్జడెట్ కాదన్నారు. సామాన్య ప్రజలకు , నిరుద్యోగులకు న్యాయం జరగదన్నారు. బడ్జెట్‌తో ఏ వర్గానికీ న్యాయం జరగదని బొత్స సత్యనారాయణ విమర్శించారు.

బడ్జెట్‌లో అంకెలే తప్ప అభివృద్ధి లేదని వైసీపీ ఎమ్మెల్సీ కుంబా రవిబాబు అన్నారు. వెనుకబడిన వర్గాలకు కేటాయింపులు లేవన్నారు. ఉత్పాదక రంగానికి పూర్తిగా కేటాయింపులు లేవని తెలిపారు. సూపర్ సిక్స్‌కు కేటాయింపులు లేవని.. నిరుద్యోగులకు 3 వేలు ఇస్తామని చెప్పారని.. ఆ ప్రస్తావన ఎక్కడా లేదని ఎమ్మెల్సీ వ్యాఖ్యలు చేశారు. బడ్జెట్ తీవ్ర నిరాశకు గురి చేసిందని మరో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి అన్నారు. ప్రజలను నిట్టనిలువునా మోసం చేశారని మండిపడ్డారు. రైతులు, మహిళలు, ఉద్యోగులు, నిరుద్యోగులను మోసం చేశారన్నారు. మహాశక్తి పథకానికి నిధుల కేటాయింపుల ప్రస్తావన లేదని అన్నారు. నిరుద్యోగులను
నిట్టనిలువునా మోసం చేశారని విమర్శించారు. తల్లికి వందనంకు కేవలం రూ.9 వేల కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. ఉచిత గ్యాస్ పథకాన్ని రూ. 90 లక్షలకే కుదించారన్నారు. ధరల స్థిరీకరణ నిధి 5 వేల కోట్లు కావాల్సి ఉండగా.. రూ.300 కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు. ఏరు దాటాక తెప్ప తగలేశారంటూ వరుదు కళ్యాణి దుయ్యబట్టారు.

ఉద్యోగులకు ఇచ్చిన హామీ నెరవేర్చలేదని ఇండిపెండెంట్ ఎమ్మెల్సీ పర్వతనేని చంద్రశేఖర్ అన్నారు. ఉద్యోగులకు ఐఆర్, పీఆర్సీ గురించి ప్రస్తావనే లేదన్నారు. నిరుద్యోగ భృతి మాటే లేదన్నారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు రూపాయి కూడా చెల్లించలేదని... వీటికి నిధులు కేటాయించలేదని అన్నారు. 79 వేల కోట్లు మాత్రమే జగన్ హయాంలో అప్పులు చేశారని చెప్పారని.. ఈ ఆర్థిక సంవత్సరంలో 1.4. లక్షల కోట్లు అప్పులు చేస్తామని చెప్పారన్నారు. 3 న వీసీలను బెదిరించారించిన ఆధారాలు ఇస్తామని తెలిపారు. వీసీలను బెదిరించిన వ్యవహారంపై జ్యుడిషియరీ విచారణ జరపాలని కోరతామని చంద్రశేఖర్ వెల్లడించారు. బడ్జెట్‌లో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలకు ప్రయోజనం చేకూర్చేలా లేదని వైసీపీ ఎమ్మెల్సీ బొమ్మ ఇజ్రాయిల్ అన్నారు. ఆత్మస్తుతి పరనింద తప్ప మరోటి లేదన్నారు. ఏడాదిలోనే 1.19 లక్షల కోట్ల అప్పులు చేశారని చెప్పుకొచ్చారు. గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల స్థలం ఇస్తామన్నారని.. కానీ దానికి బ్జటెట్‌లో కేటాయింపులు లేవన్నారు. బ్జడెట్ అంకెల గారడి తప్ప ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని బొమ్మి ఇజ్రాయిల్ విమర్శలు గుప్పించారు.

## సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు

**విజయవాడ:** కూటమి ప్రభుత్వం తొలి బ్జడెట్ సంఖ్య ఘనం - కేటాయింపులు శూన్యమంటూ ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శలు గుప్పించారు. అంతా అంకెల గారడి అని - అభూత కల్పనగా చెప్పుకొచ్చారు. దశ - దిశ లేని.. పస లేని బడ్జెట్ ఇది అంటూ వ్యాక్యలు చేశారు. రాష్ట్రం గుల్ల.. బడ్జెట్ అంతా డొల్ల అని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా, ఎన్నికల వాగ్దానాలను పూర్తిగా విస్మరించారన్నారు. సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు పెట్టారంటూ మండిపడ్డారు. ఇతర హామీలకు ఎగనామం పెట్టారని అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కాదని.. ముంచే ప్రభుత్వం అని తొలి బ్జడెట్‌తనే నిరూపితం అయ్యిందని తెలిపారు. సూపర్ సిక్స్ - సూపర్ ఎ÷-లాప్ అంటూ దుయ్యబట్టారు. అన్నదాత సుఖీభవ పథకానికి కేవలం రూ.6,300 కోట్లు కేటాయించడం అరకొరనే అని అన్నారు. రాష్ట్రంలో 54 లక్షల మంది రైతులు ఎదురుచూస్తుంటే రూ.11 వేల కోట్లు నిధులు కావాల్సి ఉంటే.. కేంద్రం ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్ కోసం రైతులను నిరీక్షణకు గురి చేయడం అన్యాయమన్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతుంటే ..ము ష్టి రూ.300 కోట్లు ధరల స్థిరీకరణ నిధికి ఇవ్వడం ద్రోహమే అని అన్నారు. తల్లికి వందనం పథకానికి నిధుల్లో కోత పెట్టారని. రాష్ట్రంలో 84 లక్షల మంది విద్యార్థులకు కావాల్సింది రూ.12,600 కోట్లు అయితే.. రూ.9,407 కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. అంటే దాదాపు రూ.3 వేల కోట్ల మేర విద్యార్థుల సంఖ్య తగ్గించదలుచుకున్నారా అని ప్రశ్నించారు. దీపం 2 పథకానికి ఏడాదికి అవసరం అయిన నిధులు సంఖ్య రూ.4500 కోట్లుఅని తెలిపారు. బ్జడెట్‌లో ఉచిత సిలిండర్ల పథకానికి కేటాయింపులు రూ.2601 కోట్లు అని.. అంటే కోటిన్నర లబ్ధిదారులు ఉండగా సగం మేర కోత పెట్టదలుచుకున్నారా అని నిలదీవారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదన్నారు. రూ.3 లక్షల కోట్ల బ్జడెట్‌లో నెలకు రూ.350 కోట్లు కేటాయించే పథకానికి నిధులు ఇవ్వడానికి కూటమి ప్రభుత్వానికి మనసు రాలేదన్నారు. నెలకు రూ.1500 ఇచ్చే మహాశక్తి పథకాన్ని మాయం చేశారన్నారు. కోటిన్నర మంది మహిళలను అన్యాయం చేశారని కామెంట్స్ చేశారు.

రూ.10 లక్షల వరకు ఉచిత రుణాలు అని చెప్పి ఒక్క రూపాయి కేటాయించకుండా డ్వాక్రా మహిళలను మోసం చేశారన్నారు. నిరుద్యోగ భృతి పథకం ఊసే లేదని... జాబ్ క్యాలెండర్ ప్రస్తావనే లేదన్నారు. నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3 వేలు ఇస్తామని చెప్పి బ్జడెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించ కుండా 50 లక్షల మంది నిరుద్యోగులను మోసం చేశారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులను వంచించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర రాజధానికి ఒక్క రూపాయి కేటాయించకుండా అప్పులతోనే అమరావతి కట్టాలని చూడటం ప్రభుత్వ అవివేకానికి నిదర్శనమన్నారు. రాష్ట్ర ప్రజలను మోసం చేసి , ఎన్నికల హామీలను గాలికి వదిలేసి మసి పూసి మారేడు కాయ చేశారన్నారు. ఈ బ్జడెట్‌లో విజన్ లేదని.. విజ్డం లేదని.. కేవలం ఇంద్రజాలమే అని అన్నారు. మిషన్ లేదు మీనింగ్ లేదు కేవలం మహేంద్రజాలమే అంటూ షర్మిల వ్యాఖ్యలు చేశారు.

## పోసానికి 14 రోజుల రిమాండ్

**రైల్వే కోడూరు:** వైకాపా నేత, సినీనటుడు పోసాని కృష్ణమురళికి అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. గురువారం రాత్రి 9.30 గంటల నుంచి శుక్రవారం ఉదయం 5 గంటల వరకు ఇరుపక్షాల మధ్య సుదీర్ఘంగా వాదనలు కొనసాగాయి. పోసాని తరఫున పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. బీఎన్ఎస్ చట్టం ప్రకారం పోసానికి 41ఏ నోటీసులు ఇచ్చి బెయిల్ ఇవ్వాలని పొన్నవోలు కోర్టును కోరారు. అందుకు నిరాకరించిన మెజిస్ట్రేట్ 14 రోజుల వరకు రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. మార్చి 12 వరకు పోసాని రిమాండ్‌లో ఉండనున్నారు. పోసానిని రాజంపేట సబ్ జైలుకు తరలించారు. కులాలు, సినీ అభిమానులు, రాజకీయ పార్టీల మధ్య విద్వేషాలు, వైషమ్యాలు రెచ్చగొట్టేలా వ్యవహరించారంటూ కేసు నమోదైంది. ఓబులవారిపల్లి మండలం కొర్లకుంటకు చెందిన జనసేన నాయకుడు జోగినేని మణి ఫిబ్రవరి 24న పోసానిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోసానిపై వివిధ సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో 26న పోసానిని హైదరాబాద్‌లో ఆయన నివాసంలో పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం ఆయనను ఓబులవారిప్లలె పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మీరు చూపించిన రికార్డుల్లోని బూతు మాటలన్నీ నావే. నేను తప్పు చేశాను. అలా మాట్లాడి ఉండకూడదు. ఇప్పుడు పశ్చాత్తాపపడుతున్నా. ఇంతకంటే నేను చేసేది, చెప్పేది ఏమీ లేదని పోసాని కృష్ణమురళి అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఎదుట అంగీకరించారు. విచారణలో తొలుత ఏ ప్రశ్న అడిగినా.. 'తెలియదు.. గుర్తులేదు' అంటూ సమాధానాలిచ్చారు. వైకాపా హయాంలో, కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పోసాని చేసిన అనుచిత వ్యాఖ్యలు, బూతులున్న వీడియోలన్నీ చూపించిన పోలీసులు ఇవి చట్టవిరుద్ధం కాదా? అంటూ ప్రశ్నించగా... ప్రతిదానికీ 'లవ్ యూ రాజా' అంటూ వింతగా జవాబులిచ్చారు. దర్యాప్తు అధికారులు లోతుగా ప్రశ్నించగా.. ఆ మాటలన్నీ తనవేనని, తాను నేరం చేశానని అంగీకరించారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్‌ను ఎందుకు తిట్టాల్సి వచ్చింది? వారి కుటుంబసభ్యుల్ని సైతం ఎవరైనా అనుచితంగా మాట్లాడాలని ప్రోత్సహించారా అని అడగ్గా మౌనం దాల్చారు. ఒక్కోసారి 'అవును రాజా... చెప్పుడు మాటలు విన్నా' అని చెప్పారు. తన వ్యాఖ్యల వ్యవహారం ఇంతవరకు వస్తుందని తెలియక తప్పు చేశానంటూ పోలీసులతో చెప్పారు. పోలీసులు విచారణను వీడియో, ఆడియో రికార్డింగ్ చేశారు. ఈ విచారణ నివేదికను కోర్టులో మెజిస్ట్రేట్‌కు సమర్పించారు.

## మూడు రాష్ట్రాల్లో హిమపాతం

న్యూఢిల్లీ: దేశంలోని మూడు రాష్ట్రాల్లో భారీగా మంచు కురుస్తోంది. జమ్మూకశ్మీర్ , హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ లలో మంచు తీవ్రంగా ఉన్నది. ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోయాయి. ఎక్కడ చూసినా మంచు దిబ్బలే దర్శనమిస్తున్నాయి. కనుచూపుమేర శ్వేత వర్ణం అలుముకుంది. అక్కడ రోడ్లన్నీ శ్వేతవర్ణాన్ని తలపిస్తున్నాయి. రోడ్లపై భారీగా హిమపాతం పేరుకుపోవడంతో అధికారులు పలు రహదారుల్ని మూసివేశారు. జమ్మూకశ్మీర్‌లో ఎడతెరిపిలేకుండా మంచు కురుస్తోంది. దీంతో చాలా ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడుతున్నాయి. అప్రమత్తమైన అధికారులు జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిని మూసివేశారు. దీంతో ఉదంపూర్ వద్ద రహదారిపై భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. బార్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ అధికారులు రోడ్డుపై పేరుకుపోయిన మంచును తొలగిస్తున్నారు.హిమాచల్ ప్రదేశ్‌లోనూ విపరీతంగా మంచు పడుతోంది. లెహ్, స్పితి సహా పలు ప్రాంతాల్లో నిరంతరంగా మంచు వర్షం కురుస్తోంది. దీంతో ఇళ్లు, వాహనాలు, రోడ్లు, చెట్లపై దట్టంగా మంచు పేరుకుపోయింది. ఇక ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్‌లో తాజాగా వర్షం కురిసింది. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లాలో పెనుప్రమాదం చోటుచేసుకుంది. శుక్రవారం ఉదయం మంచు చరియలు విరిగిపడి బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ కు చెందిన సుమారు 57 మంది కార్మికులు చిక్కుకుపోయారు. ఇండియా-చైనా సరిహద్దు ప్రాంతంలోని ఎత్తైన పర్వత ప్రాంతం వద్ద రోడ్డు నిర్మాణం పనిలో కార్మికులు ఉండగా హిమపాతం విరుచుకుపడింది. సమాచారం తెలియగానే పోలీసులు, బీఆర్ఓ సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మనా గ్రామానికి సమీపంలో మంచు చరియలు విరిగిపడి కార్మికులు చిక్కుకున్నప్పుడు సమాచారం అందిందని, వెంటనే ఐడీబీపీ, బీఆర్ఓ సిబ్బంది రంగంలోకి దిగి సహాయక చర్యలు ప్రారంభించినట్టు ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తెలిపారు. ఘటనపై ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులందరూ సురక్షితంగా బయపడాలని లార్డ్ బద్రి విశాల్‌ను ప్రార్థిస్తు÷-న్నట్టు చెప్పారు.



## 'పేదల ముఖాల్లో నవ్వులు చూడాలి.. అప్పుడే మనం పని చేసినట్లు'

**హైదరాబాద్:** పార్టీలో ఎలాంటి అంతర్గత విభేదాలు లేవు.. మా పార్టీలోనే ప్రజాస్వామ్యం ఎక్కువగా ఉందని కాంగ్రెస్ పార్టీ కొత్త ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ అన్నారు. తెలంగాణలో పనిచేసే అవకాశం వచ్చింది.. పీసీసీ చీఫ్, సీఎం, ఇతర నేతలు, కార్యకర్తలను కలుపుకొని పనిచేస్తానన్నారు. పార్టీ పటిష్టతకు, రాజ్యాంగ పరిరక్షణకు అందరం కలిసి పనిచేస్తామన్నారు. పార్టీ అధిష్టానం ఇచ్చిన బాధ్యతలను నెరవేరుస్తానని చెప్పారు. రాహుల్ గాంధీ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లధానికి కృషి చేస్తాననన్నారు. శుక్రవారం లేక్‌వ్యూలో బసలచేసిన ఆమెను సిఎం రేవంత్, మంత్రి పొన్నంలు మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీలో అంతర్గత రాజకీయాలు లేవు..ప్రజాస్వామ్యం కాంగ్రెస్ లో ఎక్కువ..పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉంటాయి.. అందరి అభిప్రాయాలకు సముచితస్థానం కల్పిస్తూ ముందుకెళ్తామన్నారు. తెలంగాణను సోనియా గాంధీ ఏ ఉద్దేశ్యంతో ఏర్పాటు చేశారో..ఆ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు. ఇక కొత్త ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ చాలా సాదా సీదా వ్యక్తి. దిల్ కుష్ తో కార్యాలయ బయట కార్యకర్తలను కలిసి విష్ చేశారు. బొకేలు ఇస్తుంటే నిరాకరించారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ బ్రహ్మచారిణి. చాలా సాదా సీదాగా ఉంటారు. అత్యవసర మీటింగులకు, రాహుల్ ఇతర రాష్టాల్లో ఉన్నప్పుడు అత్యవసర పిలుపు వస్తే మినహా ఆమె విమాన ప్రయాణం చేయరని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఆమె ఇడ్లీయే ఆమె బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్ అని తెలుస్తోంది. కేవలం రెండు జతల బట్టలే వాడుతారని అంటున్నారు. స్వాగతాలు, సన్మానాలు, బొకేలకు చాలా దూరంగా ఉంటారు. శనివారం మౌన వ్రతం పాటిస్తారు. గాంధేయ సిద్దాంతంలో భాగం.

ఆ రోజు ఎవరితో మాట్లాడరని, కేవలం సంజ్ఞలతోనే నడిపిస్తారని అంటున్నారు. కాన్వాయ్ ప్రయాణానికి దూరం సాధారణంగా ఆమె ఆటోలో వెళ్లేందుకు ప్రయార్టీ ఇస్తారు. ఎక్కడైనా రాత్రి బస చేయాల్సి వస్తే సొంత ఖర్చులతో మాజీ ఎంపీ హోదాలో ప్రభుత్వ అతిథి గృహంలో ఉంటారు. ఈ నేపథ్యంలో ఇవ్వాళ రాత్రి కూడా దిల్ కుశా గెస్ట్ హౌస్ లో ఆమె బస చేయనున్నారు. ఇందుకోసం ఆమె నేరుగా ఆన్ లైన్ లోనే రూ. 50 చెల్లించి ఓ గదిని బుక్ చేసుకున్నారు. గ్రూప్ మీటింగులు తప్ప పర్సనల్ మీటింగ్స్ కు దూరం. సమయ పాలన కచ్చితంగా పాటిస్తారు.

## గత పదేళ్లలో టన్నెల్ ఎందుకు పూర్తి చేయలేదు



**హైదరాబాద్:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను గత ప్రభుత్వం ఎందుకు పూర్తి చేయలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశ్నించారు. 2014 నుండి 2023 వరకు 200 కిలోమీటర్ల టన్నెల్ పనులు చేశాం అని హరీశ్ రావు అంటున్నారు, పదేళ్లలో మిగిలిన 19 కిమీ ఎందుకు తవ్వలేక పోయారన్నారు. హరీశ్ రావు సొల్లు పురాణం మాటలు మస్తు చెప్తాడని ఎద్దేవా చేశారు. అడిగిన దానికి తప్ప.. అన్నిటికి హరీశ్ రావు స్పందిస్తారని విమర్శించారు. ప్రమాదం జరగగానే హరీష్ రావు ఎందుకు రాలేదని మంత్రి జూపల్లి ప్రశ్నించారు. గాంధీ భవన్‌లో మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడారు. 'ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌కి హరీష్ రావు వంద వాహనాల్లో యుద్దానికి వెళ్లినట్టు వచ్చారు. అడిగిన దానికి తప్ప.. అన్నింటికీ ఆయన స్పందిస్తారు. 2014 నుండి 2023 వరకు 200 కిలోమీటర్ల టన్నెల్ పనులు చేశాం అంటున్నారు, పదేళ్లలో మిగిలిన 19 కిమీ ఎందుకు తవ్వలేకపోయారు. డబ్బులు లేక తవ్వలేదా ఎస్-ఎల్‌బీసీ లేదా.. కాంగ్రెస్ పార్టీకి పేరు వస్తుందని తవ్వలేదా?. హరీష్ సొల్లు పురాణం మాటలు మస్తు చెప్తాడు. ప్రమాదం జరగగానే హరీష్ ఎందుకు రాలేదు. నేను ఒక్కడినే టన్నెల్ లోపలికి వెళ్ళాను. టన్నెల్‌లోకి వాటర్, బురద వచ్చి ముసుకుని పోయింది. అది తీస్తే మరలా వరద వస్తది కదా. 8 మందిని తీయడానికి 100 మంది లోపలికి పోయారు. బురద, నీళ్లు వస్తున్నప్పుడు మళ్ళీ ప్రమాదం
జరిగితే.. ఇంకో ఘటన జరుగుతుంది కదా?. జాగ్రత్తగా చేయాల్సి ఉంటుంది. జాతీయ సంస్థలు అన్నీ వచ్చాయి,

ఆ సంస్థలు చెప్పినట్టు చేస్తున్నాం' అని మంత్రి జూపల్లి తెలిపారు. 'జిల్లా మంత్రిగా నేనే టన్నెల్‌లోకి వెళ్లి వచ్చా. మమ్మల్ని రానివ్వలేదు అని కొందరు డ్రామా చేశారు. రావడానికి అనుమతి ఇచ్చింది మేమే, రాజకీయ లబ్ది కోసం డ్రామా చేస్తున్నారు. మీరేమైనా అధికారంలో ఉన్నప్పుడు అనుమతి ఇచ్చారా?. వచ్చి చూడాలి అనుకుంటే.. 100 వాహనాల్లో వస్తారా?. పాలమూరు రంగారెడ్డిలో ప్రమాదం జరిగితే కేసీఆర్ వచ్చాడా?.. పవర్ హౌస్ మునిగితే కేసీఆర్ వచ్చాడా?, మంత్రి వచ్చాడా?.. కొండగట్టు ప్రమాదంలో 65 మంది చనిపోతే కేసీఆర్ వెళ్ళాడా?.. కాళేశ్వరం టన్నెల్‌లో ఏడుగురు చనిపోయినపుడు కేసీఆర్, హరీష్ పోయాడని మంత్రి జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు.

## అధికారం ఇస్తే.. అభివృద్ధిపై కాక కక్షలపైనే కాంగ్రెస్ పాలన

**కొల్లాపూర్:** ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే అభివృద్ధి చేయడం మానేసి బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు పెట్టడానికి కక్షపూరితంగా పాలన సాగిస్తుందని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులపై దాడులు చేసిన వారి చిట్టా పింకు బుక్‌లో రాస్తామని టైం వచ్చిన రోజున వారి సంగతి తేలస్తామని ప్రతిపక్షాలపై దాడులు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. శుక్రవారం కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డితో కలిసి ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. సింగోటంలో లింగాకారంలో లక్ష్మీనరసింహస్వామి వారు ఉండడం అన్నది చాలా ప్రత్యేకమైనటువంటి క్షేత్రంగా గమనిస్తూ ఉన్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు స్వామివారి దగ్గరికి దర్శనం చేసుకోవడానికి వస్తూ ఉంటారని మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రత్యేకమైన క్షేత్రం కోసం కేసీఆర్ రూ. 17 కోట్లు మంజూరు చేస్తే మరి ఆ దేవుడికి ఇచ్చిన డబ్బులు కూడా జూపల్లి కృష్ణారావు క్యాన్సిల్ చేయడం అన్నది దౌర్భాగ్యం అన్నారు. ఒక ప్రభుత్వంలో ఇచ్చినటువంటి పథకాలు ఇంకొక ప్రభుత్వంలో కొనసాగాలని పేర్కొన్నారు. కానీ ఏదో ప్రజల మీద కక్ష కట్టినట్లు దేవుడిపై కక్ష కట్టి కేసీఆర్ ఇచ్చినటువంటి రూ. 17 కోట్లను క్యాన్సిల్ చేయించడం చాలా దారుణమన్నారు. తక్షణమే క్యాన్సిల్ చేసినటువంటి డబ్బుల్ని తీసుకొని వచ్చి ఆలయ అభివృద్ధి కోసం జూపల్లి కృష్ణారావు కృషి చేయవలసిందిగా డిమాండ్ చేశారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున నిలబడ్డటువంటి ఏ నాయకుడైనా సరే ఒక ఫేస్‌బుక్‌లో చిన్న పోస్టులు పెట్టిన లేకపోతే ఏదైనా నిలబడి ప్రశ్నించిన కూడా కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నటువంటి ఘటనలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి బీఆర్ఎస్ నాయకులపై దాడులు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కార్యకర్త శ్రీధర్ రెడ్డిని చంపడం కూడా జరిగిందని గుర్తుచేశారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి సొంత జిల్లా అయినా జూపల్లి కృష్ణారావు మంత్రివర్గంలో ఉన్నప్పటికీ కూడా పోలీస్ వాళ్ళ కేసు మీద పురోగతి లేకపోవడం అన్నది చాలా దారుణమని కేవలం ప్రభుత్వానికి హంతకులకు కొమ్ముగాస్తున్నారు తప్పితే ప్రజల పక్షాన మీరు నిలబడలేదని విమర్శించారు. జూపల్లి కృష్ణారావు టూరిజం మంత్రిగా కాకుండా కొల్లాపూర్ నియోజక వర్గానికి అప్పుడప్పుడు వస్తూ టూరిస్ట్ మంత్రిగా వ్యవహారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో పండే మామిడికాయలను దేశంలోని నలుమూలాలతోపాటు ఇతర దేశాలకు కూడా ఎగుమతి జరుగుతుంటాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో కొల్లాపూర్ ప్రాంతంలో మామిడి మార్కెట్ మంజూరు చేస్తే ఈ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అభివృద్ధి ఎక్కడ కూడా కనబడడం లేదు.. పదేపదే ప్రభుత్వం ఊదరగొడుతూ రైతుబంధు రుణమాఫీ అని చెప్పారు. కానీ ఇంతవరకు పూర్తిస్థాయిలో ఎక్కడ అమలు జరగలేదు. జనవరి 26 తేదీలోపు టకీటకీ మని రైతు భరోసా డబ్బులు పడతాయన్నారు. ఇప్పుడు మళ్లీ మార్చి 30 అని చెప్తున్నారు. కనీసం ఆ తేదీలోపైన రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలన్నారు. ప్రభుత్వము రైతులను, విద్యార్థులను ఆదుకుంటలేదన్నారు. ఇతర పార్టీ నాయకులపై కక్ష కట్టి వారిపై ఆగడాలకు పడుతున్నారన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి చేయకుండా బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. నిన్న రాత్రి సాతపూర్ గ్రామంలో ఇవాళ మీటింగ్ కోసం ఫ్లెక్సీ కడుతుంటే బీఆర్ఎస్ కార్యకర్త పరమేష్‌పై దారుణంగా 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు కలసి దాడి చేశారన్నారు. నీతి నిజాయితీగా పనిచేసి కొట్లాడి తెలంగాణను తీసుకొచ్చామన్నారు. ప్రతిపక్షాల మీద దాడి చేస్తే ఏమొస్తుందన్నారు. ముఖ్యమంత్రి మీ మహబూబ్‌నగర్ జిల్లా గడ్డ మీద నుంచి చెప్తున్నాను. మేము కూడా పింకు బుక్ మెయింటెన్ చేస్తాము. కార్యకర్తలపై నాయకు లపై దాడి చేసిన వారి చిట్టా రాస్తాం మా టైం వచ్చినప్పుడు చెప్తామని ఆమె హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్, దూ రెడ్డి రఘువర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.


## రాష్ట్రంలో అస్తవ్యస్తంగా కాంగ్రెస్ పాలన : కేటీఆర్

హైదరాబాద్: రాష్ట్రంలో పాలన అస్తవ్యస్తంగా మారిందని, ఏరంగం సంతోషంగా లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో ప్రజాపాలన పరాకాష్టకు చేరిందని అన్నారు. విషాదంలోనూ మంత్రులు వినోదం పొందుతున్నారని కేటీఆర్ నిప్పులు చెరిగారు. హెలికాప్టర్ యాత్రలు చేస్తూ.. చేపకూర విందులతో ఎంజాయ్ చేస్తున్నారంటూ కాంగ్రెస్ మంత్రులపై కేటీఆర్ విరుచుకుపడ్డారు. హాస్టల్ విద్యార్థులకు మాత్రం అన్నం పెట్టకుండా పస్తులు ఉంచుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. విద్యార్థులకు కనీసం తిండి పెట్టలేని దుస్థితిలో రేవంత్ ప్రజా ప్రభుత్వం ఉందన్నారు. "అన్నం వండలేదు గుడిలో తినండి" అని నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం కొండనాగుల ఎస్టీ బాలుర హాస్టల్ సిబ్బంది విద్యార్థులకు ఆదేశాలు ఇవ్వడం దారుణమన్నారు. కొండనాగులలోని ఎస్టీ బాలుర హాస్టల్‌లో శివరాత్రి పండుగ రోజు 380 మందికి గాను 200 మంది విద్యార్థులు ఉన్నారు. అయితే మధ్యాహ్న భోజనం గుదిబండ శివాలయంలో చేసే అన్నదానానికి వెళ్ళి తినాలని, రాత్రి భోజనం కోసం వీరం రామాజిపల్లిలోని గంగమ్మ దేవాలయంలో అన్నదానానికి వెళ్లి తినమని విద్యార్థులకు చెప్పి హాస్టల్ సిబ్బంది వంట చేయడం మానేశారని కేటీఆర్ తెలిపారు. భోజనం కోసం అంత దూరం నడిచి వెళ్ళే ఓపిక లేక విద్యార్థులు పస్తులు ఉన్నారని కేటీఆర్ పేర్కొన్నారు. పండగ పూట విద్యార్థులకు కనీసం భోజనం పెట్టకుండా, అన్ని కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్ళి తినమని చెప్పడం ఏంటి అని విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కేబీఆర్ పార్కు విస్తరణ పనులపై హైకోర్టులో విచారణ

### పిటిషనర్ల వినతి స్వీకరించి తగు నిర్ణయం తీసుకోవాలని ఆదేశం

**హైదరాబాద్:**నగరంలోని కేబీఆర్ పార్కురహ దారి విస్తరణకు సంబంధించి తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. రహదారి విస్తరణ వల్ల 306 ఇళ్లు, వ్యాపార సముదాయాలు కోల్పోతున్నామని రోడ్డు నెం 92లో ఉన్న కాలనీవాసుల పిటిషన్ వేశారు. 100 నుంచి 120 ఫీట్ల వరకు విస్తరణ చేపడుతున్నారనట్లు పిటిషనర్లు



తెలిపారు. విరంచి ఆస్పత్రి చౌరస్తా నుంచి కేబీఆర్ పార్కు మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు విస్తరణ చేయాలని నిర్ణయించారని, రహదారి విస్తరణపై సీఎస్, జీహెచ్ఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చామని కాలనీవాసులు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇళ్లకు, వ్యాపార సముదాయాలకు మార్కింగ్ వేస్తూ భయాందోళనకు గురిచేస్తున్నారని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. రహదారికి మరోవైపు ప్రభుత్వ భూమియే ఉందన్నారు. అటువైపే పూర్తిగా విస్తరణ చేపడితే నష్టం తగ్గుతుందని పిటిషనర్లు కోర్టుకు తెలిపారు. దీనిపై విచారించిన హైకోర్టు..
మరోసారి
జీహెచ్ఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం ఇవ్వాలని పిటిషనర్లను ఆదేశించింది. పిటిషనర్ల వినతిపత్రాన్ని నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్‌కు న్యాయస్థానం ఆదేశిస్తూ.. పిటిషన్లపై విచారణ ముగించింది.

Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

## సంపాదకీయం

## ఎంతకాలమీ అప్పుల బాగోతం !

కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు ఆర్థిక క్రమశిక్షణ పాటించడం లేదు. ప్రతిదానికి కేంద్రం సాయాం చేయాలని దేబురిస్తున్నాయి. అదేపనిగా అప్పులు చేస్తూ ప్రజలపై భారం మోపుతున్నాయి. సంక్షేమ పథకాల పేరుతో అప్పులు చేసి వడ్డీలు కడుతున్నాయి. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో గత కెసిఆర్, జగన్ ఏలుబడిలో చేసిన లక్షల కోట్లు అభివృద్ధి పేరుతో దుబారా చేశారు. ఇప్పుడు వాటికి వడ్డీలకే వేలకోట్లు చెల్లించాల్సి వస్తోంది. ఇదంతా దుబారా కాక మరోటి కాదు. పథకాలపై సమీక్షించ కుండా ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు పోటీపడి ఉచిత పథకాలు అమలు చేస్తున్నాయి. పెన్షన్లు కూడా భారంగా మారాయి. కిలో రూపాయి బియ్యం పథకం కూడా భారంగా మారింది. వీటిపై సమీక్షించి, ధరలు పెంచాలన్న ఆలోచన చేయడం లేదు. ఇవన్నీ సమీక్షిస్తూ నెలకు కనీసం ఐదారువేల కోట్ల రూపాయలు మిగులుతాయి. తెలంగాణనే తీసుకుంటే వేల కోట్లు వడ్డీలు కట్టాల్సి వస్తోందని సిఎం రేవంత్ రెడ్డి తాజాగా చేసిన వ్యాఖ్యలు చూస్తే గత కెసిఆర్ ప్రభుత్వం చేసిన అప్పులు ఎంతగా పెరిగాయో గమనించవచ్చు. అలాగే జగన్ చేసిన అప్పులకు కూటమి ప్రభుత్వం కూడా కోలుకోలేకుండా పోయింది. అప్పులు చెల్లించేం దుకు మరిన్ని అప్పులు చేసే బదులు ఖర్చులు తగ్గించుకోవచ్చు. దుబారాను అరికట్ట వచ్చు. కానీ ప్రభుత్వాలు అలా చేయడం లేదు. ప్రభుత్వ నిర్వహణ అంటే కేవలం అప్పులు చేసి, ప్రజలకు నగదు బదిలీ చేయడం అని జగన్ నిరూపించారు. రాష్ట్రాలన్నీ ఇలా దివాళా దిశగా ఉన్నాయి. ఎక్కడా అభివృద్ధి కన్నా ఓట్లు రాబట్టే పథకాలే సాగుతున్నాయి. ఇందుకు ఏ రాష్ట్రం కూడా మినహాయింపు కాదు. అభివృద్ధి పక్కకు పోయింది. తెలంగాణలో కాళేశ్వరంపై తప్పులు ఒప్పుకోకుండా బిఆర్ఎస్ ఎదురుదాడికి దిగుతోంది. ఏ పథకం తీసుకున్నా అవినీతి కనిపిస్తోంది. నోరుంది కదాని బిఆర్ఎస్ నేతలు చేస్తున్న విపరీత వ్యాఖ్యలు,ఆరోపణలు జుగుప్స కలిగిస్తున్నాయి. ప్రతిపనికీ కేంద్రంపై ఆధారపడాల్సి వస్తోంది. రాష్ట్రాలు స్వయం సమృద్ధి సాధించకపోవడం వల్ల ఇలా దివాళా తీయాల్సి వస్తోంది. అయితే మోడీని ప్రశ్నించే ముందు తమ రాష్ట్రాల్లో తాము ఎంత సచ్ఛీలంగా పాలన చేస్తున్నామో ఆయా రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలు గమనించాలి. ప్రజలు చేస్తున్నవిమర్శలకు సమాధానం చెప్పాలి. అలాగని కేంద్రం చేస్తున్న ఆర్థిక దుర్వినియోగాన్ని తప్పు పట్టకుండా ఉండలేం. కేంద్రం చేస్తున్న దుర్వినియోగాన్ని, దుర్మార్గాలను ఎండగట్టాల్సిందే. అవినీతి నేతలకు త్వరగా శిక్షలు పడాలి. అప్పుడే దేశంలో జవాబుదారీతనం వస్తుంది. ఎంతమంది అవినీతికి పాల్పడ్డారో వారందరినీ ఒకే గాటన కట్టివుంటే బాగుండేది. రాజకీయ అవినీతిని, కార్పోరేట్ మోసాలను అరికట్టే విషయంలో ఎవరికీ అభ్యంతరం లేదు. కానీ మోడీ మాత్రం విమర్శలను పట్టించుకోవడం లేదు. ప్రజాస్వామ్యాన్ని పట్టించుకోవడం లేదు. రాజ్యాంగ వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకుని ఎంతకాలం ఇలా ముందుకు వెళతారన్నది చూడాలి. సిబిఐ, ఐటి, ఇడి దాడులపై వస్తున్న ఆరోపణలను పట్టించుకోవడం లేదు. ఆయా రాష్ట్రాల్లో చిచ్చు పెట్టి అధికారాన్ని చేజిక్కించు కుంటున్న తీరు కాంగ్రెస్ పాలనకన్నా దారుణంగా ఉంది. వ్యవస్థలను భ్రష్టు పట్టించిన ఘనత కాంగ్రెస్ దయితే..అంతకుమించిన దారుణాలను ఇప్పుడు మోడీ అనుసరిస్తున్నారు. ప్రజల సమస్యలను పక్కన పెట్టే ఇలాంటి చర్యలు సమర్థనీయం కాదు. ప్రజల సమస్యలను ప్రధానంగా పరిష్కరిస్తూనే...అవినీతి నేతలను బొక్కలో వేయాల్సిందే. రాజ్యాంగ సంస్థలు అందరి విషయంలో సమన్యాయంతో వ్యవహరించాల్సిన బాధ్యత వుంది. భారత ప్రజాస్వామ్యం పదికాలాలపాటు పటిష్టంగా నిలదొక్కుకోవాలంటే రాజ్యాంగ వ్యవస్థలు పటిష్టంగా పనిచేయాలి. నిష్పాక్షి కంగా నిర్ణయాలు తీసుకోవాలి. అధికారంలో ఉన్న సమయంలో అధికార పార్టీకి కొమ్ముకాసే విధంగా ఉండరాదు. ఇది ఒక్క కేంద్రం విషయంలో మాత్రమే జరగడం లేదు. రాష్ట్రాల్లో నూ ఇలాగే వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారు. కేంద్రాన్ని విమర్శిస్తున్న ప్రాంతీయ పార్టీల నేతలు తాము అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కూడా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. కేంద్రంలో అధికారంలో ఏ పార్టీ ప్రభుత్వం ఉంటే అవి రాజకీయ జోక్యంతో రాజ్యాంగ సంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకుంటు న్నాయి. అందుకే రాజ్యాంగ సంస్కరణలు రావాలని మేధావులు కోరుకుంటున్నారు. ప్రధానంగా వివిధ దర్యాప్తు సంస్థలు, ఎన్నికల సంఘం,ప్రణాళికా సంఘం అంటే నీతి ఆయోగ్, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, కంప్ట్రోలర్ అండ్ ఆడిట్జనరల్ వంటి అనేక సంస్థలు జవాబు దారీగా ఉండేలా పటిష్ట రాజ్యాంగం అవసరం. దేశ సమాఖ్య విధానంలో సహకార స్ఫూర్తిని పెంపొందించాల్సిన కేంద్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తోంది. భారత రాజ్యాంగ సంస్థల పట్ల విశ్వసనీయత పెరగాలి. అవి తీసుకునే నిర్ణయాలు ఏకపక్షంగా ఉండకుండా చూసుకోవాలి. అందుకు దేశవ్యాప్తంగా చర్చచేయాలి. రాజ్యాంగాన్ని అడ్డం పెట్టుకుని స్వారీ చేసే పాలకుల తీరు మారాలి. ఇలాంటి పాలకులు వస్తారని బహుశా రాజ్యాంగ రచన చేసిన వారు ఊహించ ఉండరు. అందువల్ల వ్యవస్థలను బలోపేతం చేస్తూ..రాజకీయజోక్యం లేని పాలనా సంస్థలను రూపొందించుకోవాలి. కేంద్రంలో లేదా రాష్ట్రంలో అధికరాంలో ఉన్న పార్టీలు తమ అవసరాలకు వాటిని దుర్వినియోగం చేసే విధానాలకు చెక్ పెట్టాల్సిన అసవరం ఏర్పడింది. ప్రజలు అప్రమత్తంగా లేకుంటే పాలకులు స్వారీ చేస్తారని ప్రజలు గుర్తించాలి. ఇలా ప్రజలు నిద్రలో ఉన్నంత కాలం పాలకుల తమ విధానాలనే రుద్దుతారు. తాము చేసిందే కరెక్ట్ అని చెబుతారు. దీనిని అడ్డుకోవడం అన్నది ప్రజలు తమ కర్తవ్యంగా గుర్తించాలి.తాము అప్పగించిన అధికారం దుర్వినియోగం కాకుండా చూసుకోవాలి. నిరంతరంగా ఇలాంటి అనర్థాలపై ప్రజలు చర్చించాలి. రాజ్యాంగ వ్యవస్థల పనితీరు, పాలకుల పనితీరు, అవినీతి పాలనలపై చర్చించాలి. ఎవరు అవినీతికి పాల్పడినా తోణ శిక్షలు పడేలా చేయాలి. రాజకీయ అవినీతకి లోక్‌పాల్ లాంటి సంస్థలు రావాలి. రాజ్యాంగ పరిరక్షణతో పాలకుల అవినీతి, అక్రమాలపై మేధావులు గొంతెత్తాలి. నిరంతరం ప్రజలను జాగరూకత పర్చాలి. రాష్ట్రాలు ఆర్థిక జవాబుదారీతనంతోముందుకు సాగేలా చూడాలి. ఇష్టం వచ్చినట్లు అప్పులు చేసి, అభివృద్ధి కోసమే అంటే బోనెక్కించాల్సి రావాలి.

## ఏపీ ఉద్యోగస్తుల సంఘం నూతన తాలుకా అధ్యక్షుని ఎన్నిక

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఫిబ్రవరి 28 :**

ఆంధ్రప్రదేశ్ ఉద్యోగస్తుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె. రామ సూర్య నారయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం. రమేష్ కుమార్ ఆదేశాల మేరకు నందికొట్కూరు తాలూకా అధ్యక్షునిగా ఆర్ నర్సరాజు నియామకం. శుక్రవారం నందికొట్కూరు పట్టణంలో మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు మరియు సచివాలయం పిసిలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నందికొట్కూరు తాలూకా కార్యవర్గ సమావేశం గ్రామ రెవిన్యూ కార్యాలయం నందు నంద్యాల జిల్లా అధ్యక్షులు కె.నాగేంద్రప్ప ఆధ్వర్యంలో అట్టహాసంగా జరిగినది. ఈ సమావేశంలో నందికొట్కూరు తాలుకా ప్రస్తుత అధ్యక్షుడు కె.బాలరాజు తన వ్యక్తిగత కారణాల వల్ల అధ్యక్ష పదవి నుండి తప్పుకోవడంతో నూతన అధ్యక్షుడుగా రాగిని.నర్సరాజు సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకునట్లు కే.నాగేంద్రప్ప ప్రకటించారు, అదేవిధంగా ఉపాధ్యక్షురాలిగా ఉన్న పి.భువనేశ్వరి ని కార్యదర్శిగా, నల్లబోతుల మద్దిలేటి ఉపాధ్యక్షుడుగా,




సిరాజ్ అహ్మద్ సంక్షేమ శాఖ , పి.జాకీర్ హుస్సేన్ వార్డు ఎడ్యుకేషన్ సెక్రటరీ సంయుక్త సహాయకులుగా ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె నాగేంద్రప్ప, తిరుపాలయ్య, నంద్యాల సిటీ అధ్యక్షులు సత్యం, నందికొట్కూరు తాలుకా కోశాధికారి రాముడు, కార్యవర్గ సభ్యులు మరియు నందికొట్కూరు నియోజక వర్గం లోని గ్రామ రెవిన్యూ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## బిజినవేముల గ్రామంలోచంద్రమౌళీశ్వర స్వామి రథోత్సవం

### భారీగా తరలివచ్చిన వివిధ గ్రామాల ప్రజలు

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూర్ ఫిబ్రవరి 28 :**

సంద్యాల జిల్లా నందికొట్కూరు మండల పరిధిలోని బిజినివేముల గ్రామంలో రథోత్సవం అత్యంత వైభవంగా ఆశేష జవాహిని మధ్య శుక్రవారం సాయంత్రం సూర్యాస్తమ సమయంలో ఘనంగా ప్రథమ పౌరుడుగ్రామ సర్పంచ్ రవి యాదవ్ మరియు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో తేరు లాగారు. ముందుగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛరణల తో చంద్రమౌళీశ్వర కళ్యాణమూర్తులను దివ్య రథంపై మూర్తింపజేసి ర థోత్సవం ఎటువంటి అపశృతులు దొర్లకొండ అత్యంత ఘనంగా గ్రామ ప్రజలు ఇతర గ్రామ ప్రజలు దేవాదాయ శాఖ సిబ్బంది (అన్న ప్రసాదంతో) స్వామికి సమర్పించి శివాలయం ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో పూజాది



కార్యక్రమాలునిర్వహించారు. అనంతరం శివాలయం వద్ద నుండి ప్రారంభమైన రథోత్సవం అధిక సంఖ్యలో హాజరై గ్రామ ప్రధాన వీధి అంతా భక్తజన సందోహంతో కిక్కిరిసిపోయింది. గ్రామస్తులు రథం చాగుతూ హర హర మహాదేవ శంభో శంకర అంటూ యువత ఉన్నాహంగా రథాన్ని అత్యంత ఉత్సాహంగా మెయిన్ బజార్ నుండి అంజనేయస్వామి గుడి వద్దకు కిక్కిరించిన జనంతో ప్రభుత్వం సాగింది. స్థానిక ప్రజలు శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి వారికి కాయ్ కర్పూరాలతో హారతి సమర్పించారు. ఈ రథోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా పోలీసు బందోబస్తు మధ్య అత్యంత వైభవంగా సాగింది.

## స్కాలర్స్ హై స్కూల్ సైన్స్ కార్నివాల్ ప్రదర్శనలు

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఫిబ్రవరి 28**

:నందికొట్కూరు పట్టణంలో స్కాలర్స్ హై స్కూల్ నందు సైన్స్ కార్నివాల్ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా కరస్పాండెంట్ కల్లూరి శ్రీలక్ష్మి జి ఎం కల్లూరి శివప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులు సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. విద్యార్థులు తమ సొంత జ్ఞానంతో తయారుచేసిన వివిధ రకాల సైన్స్ ప్రదర్శన నిర్వహించారు. స్కాలర్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీ లక్ష్మి, జి ఎం కాలూరి శివప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థులకు చదువులతో పాటు సైన్స్ కు సంబంధించిన ప్రదర్శనలు నిర్వహించడంలో సైన్స్ పై ఆసక్తి జ్ఞానాన్ని పెంపొదించుకొనేందుకు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కాలర్ స్కూల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ శ్రీలక్ష్మి, జి ఎం కాలూరి శివప్రసాద్, విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.





## టిడిపి టౌన్ క్లస్టర్, ఇన్చార్జి పుట్టినరోజు వేడుక

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఫిబ్రవరి 28 :**

నందికొట్కూరు టీడీపీ టౌన్ క్లస్టర్ ఇంచార్జి ఎస్ మూర్తుజావలి పుట్టిన రోజు సందర్భంగా నందికొట్కూరు లోని గవర్నమెంట్ హాస్పిటల్ సమీపంలోని మారుతినగర్ నందు గల,గోరంట్ల చిన్న రంగమ్మ వృద్ధాశ్రమంనందు వృద్ధులకు మధ్యాహ్నం భోజనం మరియు పండ్లు పంపిణీ చేసి పుట్టినరోజు వేడుకను టీడీపీ మహిళా నాయకురాలు, డా.,.డి . వనజ , టీడీపీ యూత్ అధ్యక్షులు కె . ప్రభు కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి వృద్ధాశ్రమాలు ఉండడం వల్ల వృద్ధులకు ఎంతో భరోసా కల్పించి నట్లవుతుందని వృద్ధాశ్రమం కో ఆర్డినేటర్ వి . చిట్టెన్న మరియు షారోన్ తో హర్షం వ్యక్తం చేసారు.

## నేడు జాతీయ విజ్ఞాన దినోత్సవం

### రామన్ ఎఫెక్ట్‌కు గుర్తుగా నిర్వహణ

**న్యూఢిల్లీ:** ఏటా ఫిబ్రవరి 28ను జాతీయ విజ్ఞాన దినోత్సవంగా జరుపుకుంటున్నాం. భారతదేశం 1986లో ఈ రోజును జాతీయ విజ్ఞాన దినంగా అంగీకరించింది. చంద్రశేఖర్ వెంకటరామన్ 'రామన్ ఎఫెక్ట్' కనుగొన్న రోజైన ఫిబ్రవరి 28 (1928) జ్ఞాపకార్థం జాతీయ విజ్ఞాన దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించింది. రామన్ ప్రభావం ఏంటంటే.. సముద్రపు నీటిపై సూర్యకాంతి పడినప్పుడు ఆ కాంతిలోని నీలం రంగు ఎక్కువగా పరిక్షేపం చెంది మన కంటికి చేరడం వల్లనే సముద్రం నీలంగా కనిపిస్తుందని సి.వి.రామన్ సిద్దాంతీకరించాడు. ద్రవాలపై పడిన కాంతి కిరణాలు ఎలా పరిక్షేపం చెందుతాయో తెలిపే పరిశోధన ఫలితాన్నే రామన్ ప్రభావం అంటారు. కాంతి కిరణాలు ఒక ద్రవ పదార్థంపై పడినప్పుడు ఆ కాంతి పరిక్షేపం చెందుతుంది. అంటే కాంతి కిరణాల్లోని ఫోటాన్ కణాలు, ద్రవ పదార్థాల పరమాణువులపై పడి పరిక్షేపం చెందుతాయి. చాలా ఫోటాన్లు పడేటప్పటి పౌనఃపున్యంలోనే చెదిరిపోతే, కొన్ని ఫోటాన్లు మాత్రం అంతకు తక్కువ పౌనఃపున్యంతో పరిక్షేపం చెందుతాయి. అంటే పడిన కాంతిలో కొంత భాగం మాత్రం వేరే పౌనఃపున్యంతో చెదురుతుంది. ఇదే రామన్ ఎఫెక్ట్. దీన్ని కనుగొన్నందుకు ఆయన 1930లో నోబెల్ బహుమతిని అందుకున్నారు. అందుకు జ్ఞాపకంగా, గౌరవంగా ఉండేందుకు జాతీన విజ్ఞాన దినోత్సవాన్ని జరుపుకుంటాం.

## బ్రాహ్మీ ముహూర్తం శుభదాయకం!

తిరుమల:బ్రహ్మ ముహూర్తం లేదా బ్రాహ్మీ ముహూర్తం అన్నది మన సంస్కృతిలో బాగా ప్రాచర్యం కలిగిన అంశం. దీనికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. కశ్యప బ్రహ్మ, వినతల తనయుడు అనూరుడు. సూర్యుని సారధిగా తన పుత్రున్ని చూడాలన్న కోరికతో వినత తన అండం ముందుగా పగులగొట్టి సగం శరీరం ఉన్న అనూరుడిని బయటకు తెచ్చింది. బ్రహ్మ దేవుడు అనూరుడిని ,సూర్యునికి సారధిగా నియమించి , నీవు భూలోకంలో మొదటగా కనిపించిన కాలాన్నే బ్రహ్మ ముహూర్తం అంటారు. ఈ సమయంలో గ్రహాలు,నక్షత్రాలు ఎటువంటి చెడు చేయలేవని వరమిచ్చాడు. ఒక పనిని ప్రారంభించడానికి ఒక సమయాన్ని అనుకొంటూ ఉంటాం. అలా నిర్ణయించుకున్న సమయాన్ని ముహూర్తం అంటారు. ఏదైనా ఒక పని చేయాలనుకోన్నప్పుడు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా ఒక మంచి సమయాన్ని చూసుకొని దానిని మంచి ముహుర్తంగా నిర్ణఇస్తారు. తెల్లవారుజామును సూర్యోదయానికి ముందు ఉన్న కాలం మంచి ముహుర్తం అంటారు. తెల్లవారుజామును రెండు భాగాలుగా విభజించారు. తెల్లవారుజామున రెండు ఘడియల ముందు కాలాన్ని 48 నిమిషముల ముందు కాలాన్ని ఆసురీ ముహూర్తం అని ఆసురీ ముహుర్తానికి ముందు 48 నిమిషముల ముందు కాలాన్ని బ్రహ్మ ముహూర్తం అంటారు. ప్రతి దినం బ్రహ్మ ముహుర్తమున ప్రారంభించిన పనులు నిర్విరామంగా, ఎటువంటి ఆటంకము లేకుండా జరుగుతాయంటారు. ఎక్కువమంది నూతన గృహప్రవేశంనకు ఈ సమయాన్ని ఎన్నుకుంటారు. ఈ సమయంలో పనులో చేస్తే మన మేధస్సుకు, భగవంతుని ఆశీస్సులు తోడవుతాయని అంటారు. ఆ సమయం ప్రశాంతంగా ఉంటుంది. సత్వగుణ ఆవిర్భావానికి అనుకూలంగా ఉంటుంది. రోజూ ఆ సమయంలో నిద్ర లేవడం ఉత్తమం. ధ్యానానికి, చదువుకోవడానికి ఆ రోజు చేయవలసిన సత్కార్యాలను నిర్ణయించుకోవడానికి అది ఉత్తమ కాలం. బ్రహ్మ ముహూర్తంలో ప్రారంబించాబోయే పనికి తిథి, వార, నక్షత్ర, దుర్మహూర్త ములను చూసుకోవలసిన పని లేదు. మంచి పని చేయాల్సివచ్చినా , లేదా కొత్త గా ఏదైనా కొనిగోలు చేసి ఉపయోగించాల్సి వచ్చినా , ఆటంకాలు కలుగుతాయేమో అన్న సందేహం లేకుండా ప్రారంభించవచ్చు.

ఉత్తేజిత దినపత్రిక

# చరిత్రలో ఫిబ్రవరి 28వ.తేదికి ఉన్న ప్రత్యేకత ...

" టైలర్స్ డే శుభాకాంక్షలు తెలియజేసిన

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఫిబ్రవరి 28 శుక్రవారం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బివి. జయానాగేశ్వర్ రెడ్డి గారు వస్త్రాలు లేకుండా మనిషిని ఏ విధంగా ఉంటాడో... ఊహించలేము చెప్పలేము. కాబట్టి వస్త్రాలను అలంకారప్రాయంగా మనుషులకు కుట్టి మనిషికి ఆత్మగౌరవము -అందం వేసుకున్న వస్త్రాల ద్వారానే వస్తాయి..మనిషికి అందాన్ని గౌరవాన్ని ఇచ్చే వస్త్రాలనుకుంటే టైలర్ లందరికి డాక్టర్ బి.వి జయనాగేశ్వర్ రెడ్డి గారి తరపున టైలర్ డే శుభాకాంక్షలు టైలర్ల సంక్షేమండాక్టర్ జయ నాగేశ్వర్ రెడ్డి గారితోనే సాధ్యం పందికోన ఈరన్నతెలుగుదేశం పార్టీ టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడుమరియు వాల్మీకి గిడ్డయ్య తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు

## ఏపీఎస్ఆర్టీసీలో 38 సంవత్సరాలు పని చేసి (కండక్టర్గా మరియు ప్రమోషన్ తీసుకుని ఎడిసిగా)

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఫిబ్రవరి 28,శుక్రవారం నాడు పదవీ విరమణ గావిస్తున్న ఎం. ఎర్రి స్వామి గారికి ఆయన సతీమణి తులసమ్మ గారికి పదవి విరమణ శుభాకాంక్షలు నేషనల్ మద్దూర్ యూనిటీ అసోసియేషన్ అధ్యక్ష ,కార్యదర్శులు ఎస్. ఎం. రఫిక్, ముస్తాక్ అహ్మ ద్ స్థానిక సి.ఎస్.ఐ చర్చి నందు తెలియజేశారు. ఈయన పదవీకాలంలో ఉన్నప్పుడు ప్రతి ఒక్కరికి మంచి సలహాలు ఇచ్చి మంచి మార్గంలో నడిచేటట్లు చేయుటలో ఆయన సహకరించాలని, శేష జీవితాన్ని ఆయుర్ ఆరోగ్యాలతో గడపాలని ఆ ప్రభువును కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోసిగయ్య ,షరీఫ్, చాంద్ బాషా, ఏపీఎస్ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు

# ముస్లింల పక్షపాతి సీఎం చంద్రబాబు నాయుడు గారు

## మైనార్టీలకు మళ్లీ మంచిరోజులొచ్చాయి

## ఇమామ్, మౌజన్లకు కూటమి ప్రభుత్వం వరం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**





ఎమ్మిగనూరు ఫిబ్రవరి 28 శుక్రవారం టీడీపి మైనార్టీ నాయకులు హర్షం

గత వైసీపీ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమన్ని గాలికివదిలేసింది సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు, ముస్లిం నాయకులుముస్లిం మైనార్టీల పక్షపాతి సీఎం చంద్రబాబు నాయుడు గారు అని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని, ఇందులో భాగంగా ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనం విడుదల చేశారని టీడీపి మైనార్టీ నాయకులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు ఉసేన్ ఫీరా గారు ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఇమామ్‌లు, మౌజన్లకు గౌరవ వేతనం విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మిగనూరు టీడీపి కార్యాలయంలో సీఎం చంద్రబాబుకు కృతజ్ఞత సభ, ప్రత్యేక దువా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడితూ ముస్లిం మైనారిటీలకు మళ్లీ మంచి రోజులు వచ్చాయని అన్నారు. ముస్లిం మైనారిటీల సంక్షేమానికి, అభ్యున్నతికి మొదటి నుంచి సీఎం చంద్రబాబు నాయుడు పెద్ద పీట వేశారని తెలిపారు. రాష్ట్రంలో ఐదు వేల మసీదుల్లో ఇమామ్ లకు రూ.10 వేలు, మౌజన్లకు రూ.5 వేలు ఇచ్చేందుకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారని, ఇది ముస్లింల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. అధికారం చేపట్టిన కేవలం ఎనిమిది నెలల కాలంలోనే ఇమామ్‌లు, మౌజన్ల ఆరు నెలల గౌరవ వేతనం రూ.45 కోట్లు విడుదల చేయడం పట్ల సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ముస్లిం మైనారిటీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం అమలు కానీ హామీలతో మైనార్టీలకు మోసం చేసిందని, మైనార్టీల సంక్షేమన్ని గాలికివదిలేసింది ఆరోపించారు. మాజీ సీఎం జగన్ ముస్లింలకు మొండి చెయ్యి చూపారని విమర్శించారు. ఇమామ్ లకు, మౌజన్లకు గౌరవ వేతనం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేశారని, మైనారిటీ కార్పొరేషన్ కు నిధులు కేటాయించకుండా మాయమాటలు చెప్పి మభ్యపెట్టి మోసం చేశారని మండిపడ్డారు. మళ్లీ సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో ముస్లింలకు పెద్ద పీట వేస్తున్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ మైనార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకపిలేశ్వరాలయంలో వైభవంగా త్రిశూలస్నానం ముగిసిన బ్రహ్మోత్సవాలు

**తిరుపతి ,ఉత్తేజిత ఫిబ్రవరి, 28.**



తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన శుక్రవారం ఉదయం త్రిశూలస్నానం వైభవంగా జరిగింది. ఉదయం 6.30 గంటలకు శ్రీ నటరాజ స్వామివారు సూర్యప్రభ వాహనంపై ఊరేగింపుగా అన్నారావు సర్కిల్ వరకు వెళ్లి తిరిగి ఆలయానికి చేరుకున్నారు. భక్తులు కర్పూర హారతులు సమర్పించారు. ఆ తరువాత ఉదయం 9 గంటలకు అర్చకులు శాస్త్రోక్తంగా త్రిశూలస్నానం నిర్వహించారు. శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆయుధమైన త్రిశూలానికి స్నపన తిరుమంజనం నిర్వహించి శాంతి చేకూర్చారు. పూర్ణాహుతి, కలశోద్వాసనం, మూలవర్లకు కలశాభిషేకం నిర్వహించారు. సాయంత్రం 6 నుండి రాత్రి 7.30 గంటల వరకు ధ్వజావరోహణంతో శ్రీకపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. రాత్రి 8 నుండి 10 గంటల వరకు రావణాసుర వాహనసేవ జరుగనుంది. హరిబ్రహ్మాదులకే లభ్యం గాని పవిత్రపాదపద్మాలను హృదయ చక్రంలో నిలుపుకొని నిత్యం ధ్యానం చేసిన రాక్షసభక్తుడు రావణుడు. తపస్సంపన్నుడైన రావణుడు పర స్త్రీని చెరబట్టడమనే దుర్మార్గానికి పాల్పడటం, శిష్టులైన దేవతలకు హాని తలపెట్టడం వల్ల రామబాణానికి హతుడయ్యాడు. ఇలాంటి రావణుడిని వాహనంగా చేసుకుని శ్రీకపిలేశ్వరస్వామి భక్తులకు దర్శనమిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ శ్రీ దేవేంద్ర బాబు, ఏఈఓ శ్రీ సుబ్బరాజు, సూపరింటెండెంట్ శ్రీ చంద్రశేఖర్, విశేషంగా భక్తులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాల భర్తీకి చర్యలు - టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు



ఉద్యోగుల వార్షిక క్రీడాపోటీలు ప్రారంభం

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, ఫిబ్రవరి28**

టిటిడిలో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాల భర్తీ ద్వారా యువతకు అవకాశం కల్పిస్తామని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు తెలిపారు. టిటిడి ఉద్యోగులు జాతీయ, అంతర్జాతీయ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ లలో విజేతలుగా నిలిచే స్థాయికి తయారుకావాలని కోరారు. వచ్చే ఏడాదికి యువతతో పటిష్ట టీంలను తయారు చేయాలని సూచించారు. ప్రతి ఏడాది ఆటల పోటీలు నిర్వహించడం వల్ల ఉద్యోగులు శారీరకంగా దృఢంగా ఉంటారన్నారు. టిటిడి ఉద్యోగుల కోసం స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించేందుకు చర్యలు చేపడుతామన్నారు. ఉద్యోగుల సంక్షేమం, వారి మానసిక వికాసం కోసం 1977వ సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం ఉద్యోగులకు క్రీడాపోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఉద్యోగుల వార్షిక క్రీడాపోటీలు శుక్రవారం తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో గల పరేడ్ మైదానంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా టిటిడి ఈవో శ్రీ జె. శ్యామల రావు ఉద్యోగులతో క్రీడాప్రతిజ్ఞ చేయించారు. ముందుగా ఛైర్మన్, ఈవో, అదనపు ఈవో, జేఈవో కలిసి క్రీడాపతాకాన్ని ఆవిష్కరించారు. బెలూన్లు, శాంతి కపోతాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా టిటిడి ఈవో మాట్లాడుతూ, తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే లక్షలాది భక్తులకు ఉద్యోగులు విశేషసేవలు అందిస్తున్నారని, ఈ నేపథ్యంలో పని ఒత్తిడి, మానసిక ఒత్తిడి అధికంగా ఉంటుందని, వాటిని నియంత్రించడం క్రీడల ద్వారానే సాధ్యమవుతుందన్నారు. టిటిడి ఉద్యోగులు సమిష్టి కృషితో శ్రీవారి బ్రహ్మోత్సవాలు, శ్రీ పద్మావతీ బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి, రథసప్తమిని విజయవంతం చేశారని అభినందించారు. టిటిడి ఉద్యోగులలో క్రీడా స్ఫూర్తి, స్నేహపూర్వక వాతావరణం, సమిష్టి కృషి, మనోధైర్యం కోసం క్రీడలు చాలా ఉపయోగపడతాయన్నారు. ప్రతి రోజు ఉద్యోగులు క్రీడలలో భాగస్వాములు కావడం మూలంగా వారిలో క్రమశిక్షణ, మానసిక ఉల్లాసం, శారీరక పటుత్వం పెరుగుతుందని, ప్రతి ఒక్కరూ క్రీడలలో పాల్గొనాలని సూచించారు. ఈ పోటీల్లో మొదటి స్థానం గెలుచుకున్న వారికి రూ.2వేలు, రెండో స్థానంలో నిలిచిన వారికి రూ.1800/-, మూడో స్థానంలో నిలిచినవారికి రూ.1600/- విలువగల బ్యాంకు గిఫ్ట్‌కార్డులు బహుమతులు అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి మాట్లాడుతూ టిటిడి ఉద్యోగులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ వృత్తిలో మెరుగైన, ఉత్పాదక సేవలు అందించాలని కోరారు. గ్రీకుల కాలం నుండి క్రీడలకు ప్రాముఖ్యత ఉందన్నారు.

దేశ విదేశాల్లో క్రీడలు భాగంగా ఉన్నాయన్నారు. క్రీడల ద్వారా ఆరోగ్య సమస్యలను అదుపులో ఉంచుకోవచ్చని సూచించారు. క్రీడలతో శారీరక దారుఢ్యంతోపాటు పునరుత్తేజం కలుగుతుందని చెప్పారు. టిటిడిలో ప్రతి ఒక్కరూ ఒత్తిళ్లను నియంత్రించుకుని, భావోద్వేకానికి గురికాకుండా క్రీడా స్ఫూర్తితో భక్తులకు మరింతగా సేవలు అందించాలని సూచించారు

ఈ సందర్భంగా ఛైర్మన్, ఈవో, అదనపు ఈవో, జేఈవో క్రీడలను ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో క్రీడల్లో పాల్గొనేందుకు నమోదు చేసుకున్న ఉద్యోగుల పేర్లు, టీమ్‌లు, పోటీ షెడ్యూల్ తదితర వివరాలు తెలియజేశారు. పురుషులకు, మహిళలకు వేరువేరుగా పోటీలు, ప్రత్యేక ప్రతిభావంతులకు, సీనియర్ అధికారులకు, రిటైర్డ్ ఉద్యోగులకు పోటీలను నిర్వహిస్తారు. ఇందులో టగ్ ఆఫ్ వార్, చెస్, వాలీబాల్, క్యారమ్స్, బాల్ బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, క్రికెట్, షటిల్, టెన్నిస్ తదితర క్రీడలు ఉన్నాయి. పరేడ్ మైదానంతో పాటు రిక్రియేషన్ హాల్, శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఎస్వీ ఆర్ట్స్ కాలేజీ మైదానం, ఎస్వీ జూనియర్ కాలేజీ, ఎస్వీ హైస్కూల్ ఎస్వీ యూనివర్శిటీ, ఎస్వీ అగ్రికల్చర్, వెటనరీ యూనివర్శిటీ మైదానాలలో ఉద్యోగులకు క్రీడాపోటీలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో జేఈవో శ్రీ వి.వీరబ్రహ్మం, డీఎల్వో శ్రీ ఎ. వరప్రసాద్ రావు, సీపీఆర్వో డా.టి.రవి, విజిఓ శ్రీమతి సదాలక్ష్మి, వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీ ఎ. ఆనంద రాజు, డిప్యూటీ ఈవో లు శ్రీ గోవిందరాజన్, శ్రీ దామోదరం, శ్రీ దేవేంద్రబాబు, పలువురు ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# రెవెన్యూ, రీ సర్వే అంశాలపై మరింత దృష్టి సారించి భూ సంబంధిత అంశాలు త్వరిత గతిన నాణ్యతగా తప్పులు లేకుండా పరిష్కరించాలి

## రెవెన్యూ సదస్సులు, పీజీ ఆర్ ఎస్ తదితర అర్జీల భూ సంబంధిత అంశాలను ప్రాధాన్యతగా నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,ఫిబ్రవరి28:**



రీ సర్వే రెవెన్యూ భూ సంబంధిత అంశాలు ప్రజలతో ముడిపడి ఉంటాయని, వాటిని సకాలంలో పరిష్కరిస్తే చాలా వివాదాలు ఉండవని, పీజీ ఆర్ ఎస్ తదితర గ్రీవెన్స్ ల ద్వారా, రెవెన్యూ సదస్సుల్లో అందిన పలు భూ సంబంధిత మ్యూటేషన్, సర్వే, పాస్ పుస్తకం, సర్వే నంబర్ సబ్ డివిజన్ తదితర అంశాలపై వచ్చిన అర్జీలను అత్యంత ప్రాధాన్యత గా చేపట్టి సకాలంలో బియాండ్ ఎస్ఎల్ఎ కి వెళ్లకుండా పరిష్కరించాలని, సదరు అంశాన్ని ఉన్నత స్థాయిలో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని, మరింత బాధ్యతగా అధికారులు పని చేయాలనీ జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు కలెక్టర్ గారు జెసి శుభం బన్సల్ మరియు జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు తో కలిసి జిల్లాలోని అందరు ఆర్డీవో లు, తహశీల్దార్లు, సర్వేయర్లతో రీ సర్వే, భూ సంబంధిత రెవెన్యూ అంశాలపై రెవెన్యూ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రౌండ్ ట్రూతింగ్ లో తక్కువ పురోగతి ఉందని, రీ సర్వే ప్రక్రియ జాగ్రత్తగా చేపట్టాలని, ఎప్పిఓఎల్ఆర్, గ్రౌండ్ ట్రూతింగ్ సకాలంలో చేయాలని అలా అని ఆత్రంగా తప్పులు చేయరాదని, రీ సర్వే నాణ్యతగా ఉండాలని, తగినన్ని రోవర్లు వినియోగించాలని సూచించారు. పలువురు అధికారులతో క్షేత్ర స్థాయిలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు,వారి సూచనలు సలహాలు అడిగి తెలుసుకున్నారు. రీ సర్వే జరిపే భూమి, తేదీ సమయం సంబంధిత భూ యజమానులకు, రైతులకు, పట్టాదారుకు, ఎంజాయర్స్, ఇంట్రెస్టెడ్ పార్టీ వారికి నోటీసు ద్వారా తెలిపి, పారదర్శకంగా వారి సమక్షంలో జరిగేలా చూడాలని సూచించారు. గ్రౌండ్ ట్రూతింగ్ అయ్యాక సంబంధిత అధికారులు సర్వేయర్, సచివాలయం వీఆర్వోలతో కలిసి వెక్టరైజేషన్ పూర్తి చేయాలని వివరాలు నమోదు చేయాలని సూచించారు. కొర్రిలేషన్ ప్రక్రియ ఎల్పీఎం జనరేషన్ ప్రక్రియ సక్రమంగా జరగాలి అని సూచించారు. గతంలో రీ సర్వే స్టోన్లు పాతిన వాటిపై రాతలు చెరిపే ప్రక్రియ వేగవంతం చేసి పూర్తి చేయాలని సూచించారు. గ్రామసభలలో రెవెన్యూ సదస్సుల్లోని రీ సర్వే పెండింగ్ అంశాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని త్వరితగతిన ప్రణాళికా బద్ధంగా పరిష్కరించాలని, టైం లైన్ ఏర్పాటు చేసుకుని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎఫ్ లైన్ రిపోర్ట్, ఆన్లైన్ సబ్ డివిజన్ బియాండ్ ఎస్ఎల్ఎ కి వెళ్లకుండా పరిష్కరించాలని సూచించారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెవెన్యూ సదస్సులను నిర్వహించడం అనేది రెవెన్యూ సమస్యలను గ్రామ స్థాయిలోనే పరిష్కరించే సదుద్దేశ్యంతో చేపట్టడం జరిగిందని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యతగా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. భూ హక్కు పత్రం, మ్యూటేషన్, 22ఎ నిషేధిత భూములు, సర్వే నంబర్ సబ్ డివిజన్, తదితర భూ సంబంధిత పెండింగ్ అంశాల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని

సూచించారు. డివిజన్ కార్యాలయాల నుండి ఫైళ్ళను %వ%- ఆఫీస్ నందు పంపేలా కార్యాలయాలు సిద్ధం కావాలని తెలిపారు.కోర్టు కేసుల్లో సకాలంలో స్పందించి నిబంధనల మేరకు

చర్యలు చేపట్టాలని సూచించారు. చాలా కాలం నుండి పెండింగ్ ఉన్న పలు భూ సంబంధ అంశాలకి పరిష్కారం చూపడం జరిగిందనీ, భూసేకరణ పనులు వేగవంతం అయ్యాయని, మరింత బాగా పని చేయాలని అధికారులకు సూచించారు. ఈ సదస్సు ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఆర్డీవోలు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, ఎస్డీసీలు దేవేందర్ రెడ్డి రోజ్ మాండ్, జిల్లా సర్వే అధికారి అరుణ్ కుమార్ తాసిల్దార్ లు, సర్వేయర్లు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దళిత చర్మకారుల అంగళ్లకు రక్షణ కల్పించాలి.

ఆంధ్రప్రదేశ్ దళిత చర్మకారుల సంఘం ఆధ్వర్యంలో

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు ఫిబ్రవరి 28 శుక్రవారం మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. దళిత శర్మ కారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆంథోని అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. సిఐటియు ఎమ్మిగనూరు పట్టణ కార్యదర్శి పి. గోవిందు, ఆంథోని ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో దళితులు చెప్పులు కొట్టుకొని జీవిస్తున్నారని వారు కూడళ్లలో చిన్న చిన్న బంకులు పెట్టుకొని చెప్పులు కుడుతూ జీవనం సాగిస్తున్నారు. అలాంటి దళితులకు జీవన ఉపాధికై ప్రభుత్వం వైపు నుంచి ఎటువంటి ఆదరణ లేకపోవడం జరుగుతుందని ఆరోపించారు. ఉపాధి లేక కొంతమంది వలసలు వెళు‍్తన్నారని మరి కొంతమంది బొంబాయి, బెంగళూరు వంటీ పట్టణాలకు వెళ్లి జీవనోపాధి కోసం ఏదో ఒక వృత్తి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం తమ బాధ్యతను వదిలి దళితులైన చర్మకారులకు సరైన సహకారం అందించకపోవడంతో, దిక్కుతే పరిస్థితుల్లో చెప్పులు కుట్టుకొని జీవనం సాగిస్తున్నారని అన్నారు. అలాంటి దళిత చర్మకారులకు ప్రభుత్వం ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలని వారికి బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పించి, తమ వృత్తిలో నైపుణ్యాన్ని వ్యాపార దృక్పథంతో జీవనం సాగించే విధంగా సహాయ సహకారాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ పని ప్రభుత్వం చేయకపోగా సొంతంగా ఏదో ఒక మూలన బంకు పెట్టుకుని చెప్పులు కుట్టే పని చేస్తూ తమ జీవనాధారం పోషిస్తున్న వారిపై స్థానిక మున్సిపల్ అధికారులు వాళ్ళ బంకులను ఎత్తివేయడం మానుషమని అన్నారు సోమప్ప కూడలిలో బాబు అనే చర్మకారుడు తన జీవనోపాధి కోసం చిన్న బంకు వేసుకో గా గత రాత్రి మున్సిపల్ అధికారులు దానిని తొలగించడం జరిగిందని అన్నారు దిక్కు తోచని చర్మకారులు మున్సిపల్ ఆఫీస్ ను ఆశ్రయించారని తమ వృత్తిని చేసుకోవటానికి అవసరమైన చిన్న చిన్న బంకులను తొలగించవద్దని వాళ్లు మున్సిపల్ కమిషనర్ను కోరారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కు వింత పత్రము అందజేయడం జరిగింది ఇతరులకు ఇబ్బంది లేకుండా తమ వృత్తిని కొనసాగించవచ్చని మున్సిపల్ కమిషనర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రమేష్, కెవిపిఎస్ నాయకులు మెకానిక్ రాజు, ఆనందు, బాబు, దళిత చర్మకారులు పాల్గొన్నారు.

# బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి నిజంగా ఈ మాట అన్నారా..?

తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ వేళ మెదక్-కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్ గ్రాడ్యుయేట్ బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి చెందిన ఓ న్యూస్ క్లిప్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తాను టికెట్ రూ.30 కోట్లు పెట్టి కొన్నానని.. తన గెలుపుకు సహకరించకుంటే తీవ్ర పరిణామాలుంటాయని బీజేపీ కార్యకర్తలను హెచ్చరించినట్లుగా ఓ పేపర్ కట్టింగ్ వైరల్ చేస్తున్నారు. అయితే ఆ పేపర్ కట్టింగ్ నిజమేనా..? అంజిరెడ్డి నిజంగా ఆ మాట అన్నారా..? ఈ కథనం ద్వారా తెలుసుకుందాం.

తెలంగాణలో మెదక్-కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్ గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీతో పాటుగా.. నల్గొండ-వరంగల్-ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలకు రేపు పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో మెదక్-కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్ గ్రాడ్యుయేట్ బీజేపీ అభ్యర్థి అంజి రెడ్డికి చెందిన ఓ న్యూస్ క్లిప్పింగ్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. రూ.30 కోట్లు ఇచ్చి బీజేపీ ఎమ్మెల్సీ సీటు కొన్నట్లు పేపర్ కట్టింగ్‌ను కొందరు వైరల్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అందులో నిజమెంతో ఇప్పుడు తెలుసుకుందాం.

మెదక్-కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టికెట్‌ను రూ. 30 కోట్లు ఇచ్చి తాను కొన్నట్లు బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి వ్యాఖ్యలు చూపిస్తున్న న్యూస్ క్లిప్పింగ్ వైరల్ అయింది. 'టికెట్ పుణ్యానికి ఇవ్వలేదు.. 30 కోట్లిచ్చా...!' అనే శీర్షికతో ఆ న్యూస్ క్లిప్పింగ్ కనిపించింది. 'ఎవరెవరు నాకోసం ప్రచారం చేయడం లేదో లిస్టు రాసుకుంటున్నా.. పోలింగ్ అయ్యాక ఒకొక్కడి తోలు తీస్తా. బీజేపీ కార్యకర్తలు నా కోసం ప్రచారం చేయకపోయినా సరే.. ఓటుకు రూ.2 వేలు పంచైనా గెలుస్తా. కిషన్ రెడ్డి, సంజయ్, లక్ష్మణ్‌కు 30 కోట్లు సింగిల్ పేమెంట్ చేసి టికెట్ తెచ్చుకున్నా... బీజేపీ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి మాస్ వార్నింగ్' అని వైరల్ పేపర్ కట్టింగ్‌లో పేర్కొన్నారు. 'ఇంత డైరెక్ట్‌గా, పబ్లిక్‌గా చెబుతున్నాడు. అయినా కూడా ఎక్కడ స్పందించని వ్యవస్థలు. అసలు భారతదేశంలో రాజ్యాంగం ఉందా ఉంటే అమలువుతుందా?' అని ఓ నెటిజన్ ఈ పోస్టును ఫేస్‌బుక్‌లో పోస్టు చేశాడు.

అయితే వైరల్ న్యూస్ క్లిప్పింగ్ తప్పు అని మేం నిర్ధారించాం. అది ఎడిటెడ్ న్యూస్ క్లిప్పింగ్ అని గుర్తించాం. బీజేపీ అభ్యర్థి ఎమ్మెల్సీ టికెట్



కొనుక్కున్నట్టు చూపిస్తున్న వార్త కథనాలు, సోషల్ మీడియా పోస్టులు ఏవి మాకు దొరకలేదు. పార్టీ నాయకులకు ఆయన వార్నింగ్ ఇచ్చారని చూపిస్తున్న విశ్వసనీయ సమాచారం కూడా దొరకలేదు. వైరల్ అవుతున్న క్లెయిమ్స్‌ను అంజిరెడ్డి సైతం తోసిపుచ్చారు. వైరల్ చిత్రం కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో జరిగిన గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయ సమావేశంలో తీసినదిగా గుర్తించాం.

వైరల్ ఫోటోను అంజిరెడ్డి తన ఫేస్‌బుక్‌లో 2025 ఫిబ్రవరి 20న అప్‌లోడ్ చేశారు. 'ఇవాళ కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో జరిగిన గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సమావేశంలో పాల్గొనడం జరిగింది.' అని ఆయన క్యాప్షన్‌లో రాశారు. అలాగే న్యూస్ క్లిప్పింగ్ బ్యానర్‌పై ఉన్న లింక్ మనుగడలో లేదని గుర్తించాం. గూగుల్, బింగ్‌లో వివిధ కీవర్డ్ సెర్చ్ నిర్వహించి.. తెలంగాణ న్యూస్ టుడే డైలీ ఈ-పేపర్ లేదా దాని వెబ్‌సైట్ ఎక్కడా లేదని కనుగొన్నాం.

వైరల్ వార్తా సంస్థ, అది ప్రచురిస్తున్నట్లు చూపిస్తున్న వార్తలు రెండూ ఉనికిలో లేవు. తెలంగాణ న్యూస్ టుడే డైలీ సంస్థ... న్యూస్ క్లిప్పింగ్‌ల ద్వారా వస్తున్న అన్ని క్లెయిమ్స్ ఎడిటెడ్‌గా గుర్తించాం. కాబట్టి వైరల్ క్లెయిమ్ తప్పు అని నిర్ధారించాం.

# నెహ్రూ జూపార్క్ టికెట్ ధరలు పెంపు..




హైదరాబాద్ నెహ్రూ జూపార్క్ సందర్శించాలనుకునే వారికి బ్యాడ్‌న్యూస్. జూపార్కులో ఎంట్రీ టికెట్ ధరలను పెంచారు. అలాగే లోపల సఫారీ, ట్రెయిన్ రైడ్, వెహికల్ పార్కింగ్ ఫీజులను కూడా పెంచారు. మార్చి 1 నుంచి పెరిగిన ధరలు అందుబాటులోకి వస్తాయని జూ పార్కు అధికారులు తెలిపారు.

హైదరాబాద్ నగరంలో చాలా చూడదగ్గ ప్రదేశాలు ఉన్నాయి. అందులో బహదూర్‌పురాలోని నెహ్రూ జూలాజికల్ పార్క్ ఒకటి. ఇక్కడికి ప్రతినిత్యం వేల మంది సందర్శకులు వస్తుంటారు. జూలోని రకరకాల జంతువులు, పక్షులు, సరీసృపాలను చూసి ఎంజాయ్ చేస్తుంటారు. అయితే జూపార్కును సందర్శించే వారికి ప్రభుత్వం బ్యాడ్‌న్యూస్ చెప్పింది.

జూ ఎంట్రీ టికెట్ ధర పెంచినట్లు క్యూరేటర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. చిన్నారులకు రూ. 50, పెద్దలకు రూ. 100 చొప్పున టికెట్ ధరలు నిర్ణయించారు. పార్క్ లోపల సఫారీ, ట్రెయిన్ రైడ్, ఫిష్ ఆక్వేరియం వెళ్లే ధరలు కూడా పెరిగినట్లు తెలిపారు. ఇటీవల జరిగిన తెలంగాణ జూపార్కులు, పార్కుల అథారిటీ 13వ జనరల్ బాడీ సమావేశంలో పెంపు నిర్ణయం తీసుకున్నట్లు క్యూరేటర్ వెల్లడించారు. పెరిగిన ఈ ధరలు మార్చి 1 నుంచి అమలులోకి వస్తాయని చెప్పారు. పెరగిన ధరల వివరాలు ఇలా ఉన్నాయి.

# ఏటీఎం కార్డు తరహా చిప్‌తో కొత్త రేషన్ కార్డులు..




తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు సిద్ధమైంది. కొత్త రేషన్ కార్డుల కోసం మీసేవ కేంద్రాల ద్వారా 1.50 లక్షల అప్లికేషన్లు వచ్చాయని సివిల్ సప్లయ్స్ అధికారులు వెల్లడించారు. కులగణన సర్వే, గతంలో వచ్చిన అప్లికేషన్లు అన్నీ కలిపి ఈ సంఖ్య 10 లక్షలకు చేరినట్లు తెలుస్తోంది. కుటుంబ సభ్యుల మార్పుల కోసం 20 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయని సమాచారం. మార్చి 1న లక్ష కొత్త కార్డులు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న ఉమ్మడి జిల్లాలను మినహాయించి రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లో కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

అయితే కొత్త రేషన్ కార్డులు గతంలో మాదిరి కాకుండా.. స్మార్ట్ కార్డుల రూపంలో ఇవ్వాలని భావిస్తోంది. ఏటీఎం కార్డు తరహాలో ప్రత్యేక చిప్, యూనిక్ నెంబర్‌తో కార్డులు మంజూరు చేసేందుకు నిర్ణయం తీసుకుంది. కార్డుల తయారీ కోసం షార్ట్ టెండర్ పిలిచే పనిలో సివిల్ సప్లయ్ అధికారులు నిమగ్నమయ్యారు. కార్డు నమూనా అప్రూవల్‌కోసం ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి వద్దకు ఫైల్ పంపినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి నుంచి గ్రీన్‌సిగ్నల్‌రాగానే కార్డుల ప్రింటింగ్ ప్రక్రియను మొదలుపెట్టనున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 90 లక్షలకు పైగా పాత రేషన్ కార్డు లబ్ధిదారులు ఉండగా.. వారితో పాటుగా కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను గుర్తించి కార్డులు ఇవ్వనున్నారు. పాతవి, కొత్తవి అన్నీ కూడా స్మార్ట్ చిప్‌తో కూడిన కార్డులు ఇవ్వాలని భావిస్తోంది. ఈ స్మార్ట్ రేషన్ కార్డుపై ఎవరి ఫొటోలు ఉండవని.. కేవలం ఆధార్ తరహాలో యూనిక్ నెంబర్ మాత్రమే ఉంటుందని సివిల్ సప్లయ్ డిపార్ట్‌మెంట్ అధికారులు చెబుతున్నారు. ఏటీఎం కార్డు తరహాలో ప్రత్యేక చిప్‌తో ఉండే ఈ కార్డును తయారు చేయనుండగా.. స్వైప్ చేస్తే పాయింట్ ఆఫ్ సేల్ (పీఓఎస్) మెషిన్‌లో లబ్ధిదారుల పేర్లు, ఆధార్ నెంబర్లు, అడ్రస్, ఇతర వివరాలు డిస్ ప్లే కానున్నాయి. యూనిక్‌నెంబర్ ఎంటర్ చేసినా, కార్డును స్వైప్ చేసినా పీఓఎస్ మెషిన్‌లో వివరాలు వచ్చేలా రూపొందిస్తున్నారు. ఈ స్మార్టుకార్డుతో ఎక్కడైనా రేషన్ తీసుకునేలా సాఫ్ట్‌వేర్‌ను డెవలప్ చేస్తున్నారు.

# టన్నెల్ యాక్సిడెంట్.. రంగంలోకి 'మార్కోస్

టన్నెల్‌లో 15 అడుగుల ఎత్తులో10 వేల క్యూబిక్ మీటర్ల బురద ఉందని ఇంజినీర్లు అంచనా వేశారు. ఆ బురదను బయటికి తీసేందుకు కన్వేయర్ బెల్ట్‌కు మరమ్మతులు చేస్తున్నారు. సొరంగం చివరలో పైకప్పు నుంచి పెద్ద ఎత్తున మట్టి పడుతుండటం.. సొరంగం దిగువన 15 అడుగుల ఊబిలాంటి బురద ఉండటం, అక్కడ కారు చీకటి, సరైన గాలి లేకపోవటం సహాయ చర్యలకు ఆటంకం కలిగిస్తోంది. అధునాతన కెమెరాలు, పరికరాలు కూడా పని చేయటం లేదు. సొరంగంలో 12వ కి.మీ. దాటిన తర్వాత బురద, నీళ్లలో నడిచి వెళ్లాల్సి ఉండటంతో రెస్క్యూ టీమ్స్ ఇబ్బంది పడుతున్నాయి.

టన్నెల్‌లో సరిగ్గా 13.85 కిలోమీటర్ల పొడవున్న సొరంగం చివరి భాగంలో పైకప్పు కూలి ప్రమాదం చోటు చేసుకుంది. ఆ ప్రాంతంలో ప్రత్యేక బృందంతో అన్వేషించాలని ప్రభుత్వం భావిస్తోంది. కార్మికులను రక్షించేందుకు నేడు ఆపరేషన్ మార్కోస్ చేపట్టనున్నారు. నేల, నీరు, ఆకాశం... ఎక్కడైనా, ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా సహాయక చర్యలకు దిగే సత్తా ఉన్న ఇండియన్ మెరైన్ కమాండో ఫోర్స్ సభ్యులనే మార్కోస్‌గా పిలుస్తారు. కార్గిల్‌తోపాటు కశ్మీర్ తదితర ప్రాంతాల్లో ప్రతికూల పరిస్థితుల్లో ఫలితాలను సాధించిన చరిత్ర ఆ టీంకు ఉంది. మార్కోస్‌తో పాటుగా బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్(బీఆర్‌వో) కూడా రంగంలోకి దిగనుంది. గుట్టలు, పర్వత ప్రాంతాల్లో సొరంగాలు నిర్మాణం, నిర్వహణ రికార్డు బీఆర్వోకు ఉంది.

# హైదరాబాద్ అందుబాటులోకి మరో ఫ్లైఓవర్..



హైదరాబాద్ నగరవాసులకు మరో ఫ్లైఓవర్ అందుబాటులోకి వచ్చింది. దీంతో దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న కల నెరవేరింది. ఇప్పటివరకు ఆ మార్గంలో ట్రాఫిక్‌లో చిక్కుకున్న వాహనదారులు ఇక రయ్‌మంటూ దూసుకెళ్లవచ్చు. ఇక ఎప్పటినుంచో నిర్మాణంలో ఉన్న అంబర్‌పేట్ ఫ్లైఓవర్ నిర్మాణం ఇప్పటికి పూర్తి అయింది. మహా శివరాత్రి సందర్భంగా ఈ అంబర్‌పేట్ ఫ్లైఓవర్‌ను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వాహనదారులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. అయితే కింది భాగంలో కొన్ని పనులు పెండింగ్‌లో ఉన్నాయి.

హైదరాబాద్ నగరవాసులు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న అంబర్‌పేట్ ఫ్లైఓవర్‌పై ఎట్టకేలకు వాహనాలు పరుగులు పెట్టాయి. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆదేశాలతో మహా శివరాత్రి పండగ నుంచి అంబర్‌పేట్ ఫ్లైఓవర్‌పై వాహనాల రాకపోకలకు అనుమతి లభించింది. అయితే ఈ అంబర్‌పేట్ ఫ్లైఓవర్ పనులు దాదాపుగా పూర్తి కాగా.. దాని కింది భాగంలో కొన్ని పనులు మిగిలిపోయాయి. ఫ్లైఓవర్ కింద రోడ్డు నిర్మాణం, గ్రీనరీ, ఇతర సుందరీకరణ పనులు ఇంకా జరుగుతున్నాయి. కానీ పైన ఫ్లైఓవర్‌పై మాత్రం అని పనులు పూర్తి అయ్యాయి. దీంతో స్థానిక లోక్‌సభ ఎంపీగా ఉన్న కిషన్ రెడ్డి ఆదేశాలతో ఇవాళ్టి నుంచి అంబర్‌పేట్ ఫ్లైఓవర్‌పై వాహనాలు నడిచేందుకు అనుమతి లభించింది. ఇక దీనికి సంబంధించిన అన్ని పనులను పూర్తి చేసి.. త్వరలోనే అంబర్‌పేట్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవం జరపనున్నారు.

అయితే అంబర్‌పేట్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవం వరకు ఆగకుండా.. అప్పటివరకు ప్రయాణికులకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పించేందుకు రాకపోకలకు అనుమతించాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇక అంబర్‌పేట్ ఫ్లై ఓవర్ నిర్మాణం అనేది స్థానికంగా ఉంటున్నవారికే కాకుండా ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులకు దశాబ్దాల నుంచి ఉన్న ఒక కల. తాజాగా ఈ అంబర్‌పేట్ ఫ్లైఓవర్ వాహనాల రాకపోకలకు అందుబాటులోకి రావడంతో వారంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఈ మేరకు మంగళవారం అంబర్‌పేట్ ఫ్లైఓవర్ పనులను స్వయంగా కిషన్ రెడ్డి పర్యవేక్షించారు. దీంతో ఆయన ఆదేశాలతో నేటి నుంచి నగరవాసులకు ఈ అంబర్‌పేట్ ఫ్లైఓవర్ అందుబాటులోకి వచ్చింది. గోల్నాక చర్చి నుంచి ఛే నంబర్, శ్రీ రమణ జంక్షన్ల మీదుగా నిర్మించిన 1.5 కిలోమీటర్ల ఫ్లైఓవర్ నిర్మాణాన్ని సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి కిషన్ రెడ్డి పరిశీలించారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ఈ ఫ్లైఓవర్ విస్తరణ పనులు చేపట్టినా ఛే నంబర్- శ్రీరమణ చౌరస్తాల మధ్య ఉన్న శ్మశాన వాటికల కారణంగా ట్రాఫిక్ సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. అంతేకాకుండా దీని వల్ల జాతీయ రహదారిపై స్థానికులతోపాటు వరంగల్ వెళ్లే వాహనదారులు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తిన నేపథ్యంలో.. తానే స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో మాట్లాడి ఈ అంబర్‌పేట ఫ్లైఓవర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినట్లు కిషన్ రెడ్డి తెలిపారు. ఇక ఈ అంబర్‌పేట్ ఫ్లైఓవర్ పూర్తయినా కింద సర్వీస్ రోడ్ల నిర్మాణానికి ఇంకా 6 చోట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, జీహెచ్‌ఎంసీ భూసేకరణ చేపట్టాల్సి ఉందని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. దానికి సంబంధించి.. రూ.2.51 కోట్ల నష్టపరిహారం చెక్కు అందుకున్నా.. అందుకు భూమిని రాష్ట్ర ప్రభుత్వం ఇంకా జాతీయ రహదారుల శాఖకు అప్పగించలేదని తెలిపారు. భూసేకరణ పూర్తి చేసి.. స్థలాన్ని అప్పగిస్తే పనులు త్వరగా పూర్తి చేస్తామని కిషన్‌రెడ్డి వెల్లడించారు.

## డేంజర్‌లో ఐటీ ఉద్యోగుల ఆరోగ్యం..

84 శాతం మంది ఫ్యాటీ లివర్ సమస్యతో, 71శాతం మందిని ఊబకాయం, 34 శాతం మంది షుగర్, బీపీ సమస్యలతో బాధపడుతున్నట్లు తేలింది. ఎక్కువ సేపు ఒకే చోట కూర్చోవడం, నిద్రలేమి, పని ఒత్తిడి, పనివేళలు అనారోగ్య సమస్యలకు కారణాలుగా గుర్తించారు. చాలా మంది యువత కలల కొలువు ఐటీ ఉద్యోగం. ఐదంకెల జీతం, వారానికి రెండ్రోజులు వీకాఫ్, కార్పొరేట్ వర్క్ కల్చర్, హైఫై లఫ్. అబ్బో.. ఇలా చెప్పుకుంటే పోతే ఐటీ ఉద్యోగుల లైఫ్ స్టైల్ మామూలుగా ఉండదు. అందుకే చాలా మంది ఐటీ ఉద్యోగాలు చేసేందుకు పోటీ పడుతుంటారు. అయితే ఇది నాణానికి ఒక వైపు మాత్రమే. కాయిన్ మరో వైపు తిప్పి చూస్తే కానీ తెలియదు.. ఐటీ ఉద్యోగులకు ఉండే వర్క్ ప్రెజర్, నైట్ షిఫ్టులు, జీవనశైలిలో మార్పులు. వీటి కారణంగా చాలా మంది ఐటీ ఉద్యోగులు అనారోగ్యం బారిన పడుతున్నారు.

ఎంతలా అంటే.. దేశంలో ఐటీ, దాని అనుబంధ రంగాల్లో 54 లక్షల మంది పని చేస్తుండగా.. వారిలో 84% మంది ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడుతున్నట్లు తేలింది. మరో 71 శాతం మందిని ఊబకాయం, 34 శాతం మంది షుగర్, బీపీ తదితర సమస్యల బారిన పడే ప్రమాదంలో ఉన్నారు. హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ స్కాలర్లు, ఓ ప్రైవేట్ హాస్పిటల్ చేసిన అధ్యయనంలో షాకింగ్ విషయాలు వెల్లడయ్యాయి. ఐటీ ఉద్యోగులు తీసుకునే ఫుడ్‌లో అధిక క్యాలరీలతో పాటు కూల్ డ్రింక్స్, శారీరక శ్రమ లేకపోవడంతోనే ఊబకాయం, కాలేయ జబ్బులు పెరుగుతున్నాయని గుర్తించారు. వారి జీర్ణక్రియ సక్రమంగా లేకపోవడంతో కాలేయ జబ్బులొస్తున్నాయని గుర్తించారు.

జూన్ 2023 నుంచి జూన్ 2024 వరకు 3,450 మందికి వైద్య పరీక్షలు చేయించగా కీలక విషయాలు వెల్లడయ్యాయి. హెల్త్ చెకప్ చేయించుకున్న ఐటీ ఉద్యోగుల్లో 84 శాతం మంది ఊబకాయం, ఫ్యాటీలివర్‌తో బాధపడుతున్నారు. మరో 5 శాతం మందికి కాలేయం చుట్టూ కొవ్వు పేరుకుపోయింది. 71 శాతం మంది యువకుల్లోనూ ఊబకాయం ఎక్కువగా ఉందని తేలింది. 34 శాతం మంది ఐటీ ఉద్యోగుల్లో జీర్ణక్రియ అపసవ్యంగా ఉందని గుర్తించారు. ఆహారం తక్కువగా తీసుకుంటున్నా.. వీరిలో చాలా మందిని అజీర్తి సమస్య వేధిస్తోంది. దీనికి అదనంగా 10 శాతం మంది షుగర్‌తో ఇబ్బందులు పడుతున్నారు. ఒత్తిడి, పనివేళలు, ఎక్కువ సేపు ఒకే చోట కూర్చోవడం, నిద్రలేమి తదికర కారణాల వల్ల ఐటీ ఉద్యోగులు అనారోగ్యం బారిన పడుతున్నట్లు తేలింది. ఇలా అయితే కష్టమేనని.. ఐటీ ఉద్యోగులు కాస్తంత శరీరాక శ్రమ చేయాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. లేదంటే తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కొనే ఛాన్స్ ఉందని హెచ్చరిస్తున్నారు.

# ఈ ఏరియాలో భూముల ధరలకు రెక్కలు..!

హైదరాబాద్ ఓఆర్ఆర్ నుంచి ఫోర్త్ సిటీని కలుపుతూ రీజినల్ రింగు రోడ్డు వరకు గ్రీన్ ఫీల్డ్ రహదారి నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఈ రహదారి నిర్మాణంపై కీలక అప్డేట్ వచ్చింది. రహదారి నిర్మాణానికి హెచ్ఎండీఏ టెండర్లు ఆహ్వానించింది. టెండరు దాఖలుకు గడువు ఈనెల 28 కాగా, వచ్చే నెల 21న టెండర్లు తెరవనున్నారు.

హైదరాబాద్ విస్తరణపై రేవంత్ సర్కార్ స్పెషల్ ఫోకస్ పెట్టిన సంగతి తెలిసిందే. ఫ్యూచర్ సిటీ పేరుతో ఫోర్త్ సిటీని ఏర్పాటు చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్ పేట సమీపంలో ఈ సిటీని అభివృద్ధి చేస్తున్నారు. అక్కడే స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తుండగా.. హైదరాబాద్ ఓఆర్ఆర్ నుంచి ఫ్యూచర్ సిటీలను కలుపుతూ గ్రీన్‌ఫీల్డ్ రహదారిని నిర్మించనున్నారు. ఈ రహదారి నిర్మాణం పనులకు శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి పనుల కోసం టెండర్లను ఆహ్వానించింది. రెండు ప్యాకేజీల్లో ఈ రహదారి పనులు పూర్తి చేసేందుకు సిద్ధమయ్యారు.

ప్రస్తుత హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డుని రావిర్యాల ఇంటర్‌ఛేంజ్ 13 నుంచి ఆమన్‌గల్ రీజనల్ రింగ్ రోడ్డు కనెక్ట్ చేస్తూ ఈ రహదారి నిర్మించనున్నారు. మొత్తం 41.50 కి.మీ పొడవుతో ఈ గ్రీన్‌ఫీల్డ్ రహదారిని ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే రహదారి నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియ కొలిక్కి సైతం కొలిక్కి వచ్చింది. దీంతో రహదారి నిర్మాణానికి హెచ్ఎండీఏ టెండర్లు పిలిచింది. తొలిదశలో రావిర్యాల్ ఇంటర్ ఛేంజ్ నుంచి రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేట్ వరకు 19.2 కిలోమీటర్ల మేర రహదారిని నిర్మిస్తారు. రెండోదశలో మీర్‌ఖాన్‌పేట్ నుంచి ఆమన్‌గల్ వరకు మొత్తం 22.30 కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించనున్నారు.



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కందుకూరు, యాచారం, కడ్తాల్, ఆమన్‌గల్ మండలాలుతో పాటుగా.. 14 గ్రామాలను కలుపుతూ ఈ రహదారిని అందుబాటులోకి తీసుకున్నారు. తొలి దశ- 19.2 కి.మీకు మొత్తం వ్యయం- రూ.1,665 కోట్లు కాగా.. రెండో దశ- 22.30 కి.మీకు రూ.2,365 కోట్లు అంచనా వ్యయంగా నిర్ధారించారు. 100 మీటర్ల వెడల్పుతో యాక్సెస్ కంట్రోల్ ఎక్స్‌ప్రెస్‌వేను నిర్మిస్తున్నారు. ఆరు లైన్ల మెయిన్ క్యారేజ్ వేను భవిష్యత్తులో 8 లైన్లుగా విస్తరించేందుకు వెసులుబాటుగా భూసేకరణ చేపట్టారు. ఆ మార్గంలో మెట్రో, రైల్వే కారిడార్ కోసం అటు ఇటు 20 మీటర్ల వెడల్పుతో భూమి రిజర్వు చేయనున్నారు. పచ్చదనం కోసం 2 మీటర్ల వెడల్పుతో సెంట్రల్ మీడియన్, ఇరువైపులా గ్రీన్‌బెల్ట్, సైకిల్ ట్రాక్, యుటిలిటీ కారిడార్ ఏర్పాటు చేయనున్నారు. టెండర్ పత్రాలు ఫిబ్రవరి 28 నుంచి సమర్పించాలని.. మార్చి 21న సాంకేతిక బిడ్లు తెరవనున్నట్లు హెచ్ఎండీఏ అధికారులు తెలిపారు. కాగా, ఈ రహదారి నిర్మాణంతో ఆయా గ్రామాల్లో భూమలు ధరలకు రెక్కలు రానున్నాయి. ఇప్పటికే అక్కడ ఎకరం కోట్లలో పలుకుతుండగా.. మరింతగా పెరగనున్నాయి.

# రేవంత్ సర్కార్ శివరాత్రి కానుక.. అకౌంట్లలో డబ్బులు జమ...

శివరాత్రి పర్వదినాన రాష్ట్రంలోని నిరుపేద రైతు కూలీలకు రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను ప్రభుత్వం రిలీజ్ చేసింది. ఎన్నికల కోడ్ అమలులో లేని ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో నిధులు విడుదల చేసింది. రాష్ట్రంలో ఇప్పటివరకు 83,420 మందికి రూ.50.65 కోట్లు చెల్లించినట్లు అధికారులు తెలిపారు.

శివరాత్రి పర్వదినాన తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం భూమి లేని నిరుపేదల రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ పథకం కింద ఏడాదికి రూ.12 వేలు రెండు విడతల్లో కూలీల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఈ నేపథ్యంలోనే భూమిలేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను ఇవాళ ప్రభుత్వం రిలీజ్ చేసింది. ప్రస్తుతం 7 ఉమ్మడి జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా.. ఆ జిల్లాలను మినహాయించి మిగిలిన ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లోని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల చేసింది. రిపబ్లిక్ డే పురస్కరించుకొని జనవరి 26న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ప్రారంభించగా.. గ్రామ సభలు నిర్వహించి ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపిక చేసి అర్హులను గుర్తించారు. ఆ తర్వాత రైతు కూలీల ఖాతాల్లోకి రేవంత్ సర్కార్ నిధులు విడుదల చేసింది. తొలి విడతలో మొత్తం 18,180 మంది కూలీలకు రూ. 6 వేల చొప్పున డబ్బులు జమ చేసింది. అయితే ఆ తర్వాత గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు రావటంతో కోడ్ అమల్లోకి వచ్చింది. దీంతో వివిధ పథకాలతో పాటుగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కూడా నిలిచిపోయింది. అయితే ఎన్నికల కోడ్ అమల్లో లేని ఉమ్మడి



మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన రైతు కూలీల అకౌంట్లలో డబ్బులు జమ చేయాలని సర్కార్ నిర్ణయించింది. ఈ మేరకు ఆయా జిల్లాల్లోని లబ్ధిదారులకు నేడు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి.

ఆ రెండు ఉమ్మడి జిల్లాల్లో దాదాపు 66,240 మంది రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. ఒక్కొక్కరికి రూ.6 వేల చొప్పున మొత్తం రూ.39.74 కోట్లు వారి ఖాతాల్లో జమ చేశారు. ఈ పథకంలో భాగంగా ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 83,420 మంది ఉపాధి కూలీలకు 50.65 కోట్లు చెల్లించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను ప్రభుత్వం చెల్లించనున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే డబ్బులు పడిన వారు అకౌంట్లు చెక్ చేసుకోవాలని.. అర్హులైనా డబ్బులు జమ కానివారు మండల అధికారులను కలవాలని సూచించారు.

# రుణం తిరిగి చెల్లించిన అంబానీ.. దూసుకెళ్తున్న రిలయన్స్ షేర్లు..



ఒకప్పుడు దిగ్గజ పారిశ్రామిక వేత్తల్లో ఒకరిగా ఉన్న అనిల్ అంబానీ.. తర్వాతి కాలంలో తన ప్రాభవాన్ని కోల్పోయారు. అప్పుల ఊబిలో చిక్కుకున్నారు. ఈ క్రమంలోనే తన కంపెనీల షేర్లు కూడా కుదేలయ్యాయి. గరిష్ట స్థాయిల నుంచి దిగొచ్చాయి. అయితే ఇప్పుడు ఒక సానుకూల ప్రకటనతో షేర్లు దూసుకెళ్తున్నాయి. వరుసగా అప్పర్‌స ర్క్యూట్లు కొడుతుండటం విశేషం.

అనిల్ అంబానీ.. ఒకప్పుడు తన సోదరుడు ప్రస్తుతం రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్, భారత్‌లోనే అత్యంత కుబేరుడు అయిన ముకేశ్ అంబానీ కంటే అత్యంత ధనవంతుడు. అయితే కాలం గడుస్తున్న కొద్దీ అనిల్ అంబానీ తన సంపద కోల్పోతూ వచ్చారు. బ్యాంకుల వద్ద అప్పులు ఎక్కువగా తీసుకొని వాటిని చెల్లించలేకపోయారు. వ్యాపారాల్లో నష్టాలు వచ్చాయి. దీంతో అంబానీ ఒక దశలో దివాలా తీసినట్లు స్వయంగా ప్రకటించారు. వేల కోట్లుగా ఉన్న ఆస్తులు వందల కోట్లకు చేరాయి. అనిల్ అంబానీకి ఇక ఇప్పుడు మంచి రోజులు వచ్చిన ట్లే కనిపిస్తోంది. ఇన్ని రోజులు మీడియాకు దూరంగా ఉన్న ఆయన కొద్ది రోజుల కిందట ముకేశ్ అంబానీ తనయుడు అనంత్ అంబానీ ప్రీవెడ్డింగ్ కార్యక్రమంలో కనిపించారు.

తాజాగా అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ పవర్ కంపెనీ.. ఐసీఐసీఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, డీబీఎస్ బ్యాంకులకు చెల్లించాల్సిన రుణాల్ని సెటిల్ చేసినట్లు తెలిసింది. ఈ క్రమం లోనే రిలయన్స్ పవర్ షేర్లు ఇవాళ్టి సెషన్‌లో దూసుకెళ్లాయి. ప్రస్తుతం వార్త రాసే సమయం లో దాదాపు 5 శాతం లాభంతో రూ. 23.90 వద్ద ఉంది. ఇక గత 5 రోజుల్లో చూసుకుంటే ఏకంగా 20 శాతానికిపైగా షేరు పుంజుకుంది. ఈ స్టాక్ ఏడాది వ్యవధిలోనే ఏకంగా 130 శాతానికిపైగా ఎగబాకింది.

రిలయన్స్ పవర్ స్టాక్ 52 వారాల గరిష్ట విలువ రూ. 33.15 కాగా.. కనిష్ట విలువ రూ. 9.05 గా ఉంది. గత నాలుగేళ్లలో ఈ స్టాక్ 2 వేల శాతానికిపైగా పెరిగింది. 2020 మార్చి 27న రూ.1.13 వద్ద ఉండగా.. ఇప్పుడు రూ. 23 లెవెల్‌కు చేరుకుంది. రిలయన్స్ పవర్ ఎంక్యాప్ ప్రస్తుతం రూ. 9.11 వేల కోట్లుగా ఉంది. మరోవైపు రిలయన్స్ పవర్ పేరెంట్ కంపెనీ రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా జేసీ ఫ్లవర్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీకి రూ. 2100 కోట్ల మేర బకాయిలు ఉండగా.. దీనిని కూడా తిరిగి చెల్లించేందుకు సిద్ధమవు తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఆ స్టాక్ కూడా భారీగా పెరుగు తోంది. ఇవాళ 5 శాతాని కిపైగా పెరిగి ఇంట్రా డేలో రూ. 253.40 వద్ద గరిష్టాన్ని తాకింది. ఇది 5 రోజుల్లో 27 శాతా నికిపైగా పెరగడం విశేషం. 6 నెలల్లో 44 శాతానికిపైగా ఎగబాకిం ది. ఏడాదిలోనే 70 శాతం పుంజుకుంది. దీని మార్కెట్ విలువ ప్రస్తుతం రూ. 9.91 వేల కోట్లుగా ఉంది. ఇక రానున్న రోజుల్లో కూడా ఈ షేర్లు పెరిగే అవకాశాలే ఉన్నట్లు తెలుస్తోంది.

# క్రెడిట్ కార్డ్ బిల్లు కట్టలేకపోతున్నారా?




క్రెడిట్ కార్డుల వినియోగం ఇటీవలి కాలంలో విపరీతంగా పెరిగిపోయిందని చెప్పొచ్చు. అత్యవసర సమయాల్లో ఇది చక్కగా ఉపయోగపడుతుంది. అయితే చాలా మంది క్రెడిట్ కార్డు బిల్లును సకాలంలో చెల్లించలేక ఇబ్బందులు పడుతుంటారు. వారి కోసం ఒక మంచి ఆప్షన్ ఉందని తెలుసా? అదే క్రెడిట్ కార్డ్ బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్. మరి ఇప్పుడు దీని గురించి తెలుసుకుందాం.

మీరు క్రెడిట్ కార్డు వాడుతున్నారా? మరి బిల్లు సకాలంలో చెల్లిస్తున్నారా? చాలా మంది ఈ రోజుల్లో క్రెడిట్ కార్డుల్ని ఎక్కువ వినియోగించి పరిమితికి మించి ఖర్చులు చేస్తున్నారు. ఇక దానిని గడువులోగా చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారు. అలాంటప్పుడు ఆ బిల్లును ఇతర క్రెడిట్ కార్డుకు బదిలీ చేసుకోవచ్చని తెలుసా. క్రెడిట్ కార్డు చెల్లింపుల విషయంలో బ్యాలెన్స్ బదిలీ అనేది ఒక రక్షణ ఆయుధంగా పనిచేస్తుంది. ఇప్పుడు ఈ బ్యాలెన్స్ బదిలీ అంటే ఏంటో చూద్దాం. మీ దగ్గర రెండు క్రెడిట్ కార్డులు ఉన్నాయనుకుందాం. దాంట్లో మొదటి క్రెడిట్ కార్డుపై బిల్లు బకాయి ఉంది. అయితే మీరు బిల్లు చెల్లించడానికి నగదు లేకుంటే.. మొదటి క్రెడిట్ కార్డులోని బ్యాలెన్స్‌ను రెండో క్రెడిట్ కార్డుకు ట్రాన్స్‌ఫర్ చేసి కొన్నాళ్ల తర్వాత (బిల్లింగ్ సైకిల్ ప్రకారం) బిల్లు చెల్లించొచ్చు. క్రెడిట్ కార్డ్ బ్యాలెన్స్ బదిలీ కోసం నెట్ బ్యాంకింగ్ సహా ఆయా క్రెడిట్ కార్డుల కస్టమర్ కేర్‌ను సంప్రదించొచ్చు. క్రెడిట్ కార్డు బిల్లు సకాలంలో చెల్లించని పక్షంలో డిఫాల్ట్ అయ్యే ప్రమాదం ఉంటుంది. ఇలాంటి సందర్భంలోనే బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్ ఉపయోగపడుతుంది. డిఫాల్ట్ అవ్వకుండా కాపాడుతుంది. మీ దగ్గరుండే అదనపు క్రెడిట్ కార్డుకు గల 30–45 రోజుల బిల్లింగ్ సమయాన్ని ఉపయోగించుకోవచ్చు.

బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్ సేవలపై రుసుములు, ఇతర వడ్డీ వంటివి అమలవుతాయి. ఈ సేవలపై 1 నుంచి 5 శాతం వరకు ప్రాసెసింగ్ ఫీ ఉండొచ్చు. రెండో కార్డుపై కూడా నిర్దేశిత పరిమితి (30–45 రోజులు) దాటాక వడ్డీ రేటు వర్తిస్తుంది. ఇవి బ్యాంకుల్ని బట్టి మారుతుంటాయి. బిల్లు చెల్లించేందుకు తక్కువ టైంలో లోన్ పొందలేని పరిస్థితుల్లో ఉన్నవారు, ఇప్పటికే రుణ భారంతో ఇబ్బంది పడేవారు బకాయిల్ని చెల్లించేందుకు ఈ సదుపాయం ఉపయోగించుకోవచ్చు. ఇక క్రెడిట్ కార్డు బకాయి బ్యాలెన్స్ ఎక్కువగా ఉన్నప్పుడు పర్సనల్ లోన్ ఎంచుకోవచ్చు. దీంట్లో లోన్ తీర్చే వ్యవధి ఎక్కువగా ఉంటుంది. ఇప్పటికే హోం లోన్ ఉన్న వారు టాప్ అప్ హోం లోన్ పరిశీలించొచ్చు. తరచుగా బ్యాలెన్స్ బదిలీ అవకాశాన్ని ఎంచుకున్నప్పుడు క్రెడిట్ స్కోరు తగ్గే అవకాశం ఉంటుంది. లోన్ పొందడంతో పాటు కొత్త క్రెడిట్ కార్డుల ఆమోదం కూడా కష్టతరమవుతుంది.

# మళ్లీ భారీగా జంప్.. లేటెస్ట్ రేట్లు ఇవే..



యూఎస్ ఫెడరల్ రిజర్వ్ దెబ్బకు బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. గత కొంత కాలంగా ఫెడ్ వడ్డీ రేట్లను పెంచిన సమయంలో.. డాలర్, బాండ్ ఈల్డ్స్‌కు మంచి డిమాండ్‌తో బంగారం ధరలు పడిపోయిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత కొన్ని దఫాలుగా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను స్థిరంగా ఉంచుతూ వచ్చింది. ఈ క్రమంలో కాస్త అటూఇటుగా కదలాడాయి. అయితే ఇటీవల కొంత కాలంగా ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గిస్తుందని సంకేతాలు వినిపిస్తున్నాయి. దీంతో గోల్డ్ రేట్లు ఆకాశాన్నంటుతున్నాయి. ఇవాళ ఫెడ్ సమావేశం నిర్ణయాలు వెలువడనున్నాయి. ఈసారి వడ్డీ రేట్లు తగ్గిస్తుందా? తగ్గించేదానిపై ఏమైనా సంకేతాలిస్తుందా? అనేదానిపైనే అందరి దృష్టి నెలకొంది. సాధారణంగా ఫెడ్ వడ్డీ రేట్లు పెంచితే.. బంగారం ధరలు పడుతుంటాయి. అదే తగ్గిస్తే మాత్రం.. బంగారం ధరలు అడ్డూఅదుపూ లేకుండా పెరిగే అవకాశం ఉంది. ఇప్పుడు బంగారం, వెండి రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం. ఇంటర్నేషనల్ మార్కెట్లలో పసిడి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు 2158 డాలర్ల వద్ద కొనసాగుతోంది. మరోవైపు స్పాట్ సిల్వర్ రేటు 25 డాలర్ల దిగువకు చేరింది. ఇక డాలర్‌తో చూస్తే రూపాయి మారకం విలువ పతనమైంది. ప్రస్తుతం రూ .83.048కి చేరింది. ఇక దేశీయ మార్కెట్లలో పుత్తడి ధరలు ఎగబాకుతున్నాయి. ఒకరోజు స్వల్పంగా తగ్గితే.. మరుసటి రోజు అంతకుమించి పెరుగుతూ వస్తున్నాయి. తాజాగా హైదరాబాద్ నగరంలో బంగారం ధర 22 క్యారెట్లపై రూ. 420 పెరగ్గా.. తులానికి రూ. 90,800 మార్కుకు చేరింది. ఇక 24 క్యారెట్స్ పసిడి ధర రూ. 460 ఎగబాకి 10 గ్రాములపై రూ.90,330 మార్కు వద్ద ట్రేడవుతోంది. కిందటి రోజు బంగారం ధరలు వరుసగా రూ. 210, రూ. 230 చొప్పున తగ్గాయి. దేశ రాజధాని ఢిల్లీలో కూడా గోల్డ్ రేట్లు ఎగబాకాయి. ఇక్కడ ప్రస్తుతం తులం బంగారం రేటు 22 క్యారెట్లపై రూ. 420 పెరిగి రూ. 90,950 వద్ద ఉండగా.. 24 క్యారెట్స్ స్వచ్ఛమైన బంగారం రేటు రూ. 460 ఎగబాకి రూ. 66,480కి చేరింది. ఇక బంగారం రేట్లు పెరిగిన తరుణంలో వెండి ధరలు కూడా ఎగబాకాయి. ప్రస్తుతం ఢిల్లీలో ఇది రూ. 300పెరిగి రూ. 90,300 మార్కు వద్ద కదలాడుతోంది. మరోవైపు హైదరాబా ద్‌లో వెండి ధర రూ. 300 పెరిగి రూ. 90,300 మార్కు వద్ద కొనసాగుతోంది. బంగారం, వెండి ధరలు ప్రాంతాల్ని బట్టి మారుతుంటాయి. స్థానిక పన్ను రేట్లు ఈ ధరల్ని ప్రభావితం చేస్తుంటాయి.

# లక్షల్లో సిమ్ కార్డుల రద్దుకు కేంద్రం ఆదేశాలు..



సిమ్ కార్డులకు సంబంధించి ఎన్నో స్కామ్స్ బయటపడుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఇప్పుడు దేశవ్యాప్తంగా లక్షల సంఖ్యలో నకిలీ లేదా తప్పుడు సిమ్‌కార్డుల్ని ఏరివేసేందుకు చర్యలు చేపట్టింది ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం. దీని కోసం ప్రత్యేక విభాగం రంగంలోకి దిగింది కూడా. ఏకంగా భారత్‌లో 21 లక్షలకుపైగా సిమ్ కార్డులు అనుమానాస్పదంగా ఉన్నట్లు గుర్తించింది. భారత్‌లో దాదాపు 21 లక్షలకుపైగా సిమ్ కార్డులు.. తప్పుడు/నకిలీ ప్రూఫ్స్ ఆధారంగా జారీ అయినట్లు తెలిసింది. ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలీకమ్యూనికేషన్స్ వెల్లడించింది. తమ విశ్లేషణలో ఇది తేలిందని పేర్కొంది. ఈ మేరకు తాము ఇప్పటికే ఎయిర్‌టెల్, జియో సహా వొడాఫోన్ ఐడియా సంస్థలకు అలర్ట్ జారీ చేసినట్లు స్పష్టం చేసింది. ఇప్పటికే కొన్ని అనుమానాస్పదంగా అనిపించిన నంబర్ల లిస్ట్ విడుదల చేసి.. వాటి పత్రాల్ని తక్షణమే రీవెరిఫికేషన్ చేయాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. అవి బోగస్ ప్రూఫ్స్ అని తేలిదే వెంటనే సదరు సిమ్ కార్డుల్ని రద్దు చేయాలని తెలిపింది డీఓటీ.

దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 114 కోట్ల మొబైల్ కనెక్షన్లను డీఓటీకి చెందిన ఆర్టిఫిషియెల్ ఇంటెలిజెన్స్ అండ్ డిజిటల్ ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్.. సంచార్ సాతీ కార్యక్రమం కింద విశ్లేషించింది. వీటిల్లో మొత్తం 21 లక్షల వరకు సిమ్ కార్డుల్ని యాక్టివేట్ చేసుకునేం దుకు తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సమర్పించినట్లు గుర్తించింది. చాలా సిమ్స్‌ను వీటిల్లో సైబర్ నేరాల కోసం వాడుతున్నట్లు అనుమానిస్తోంది. ఒకవేళ ఇదే నిరూపితమైతే గనుక ఆ సిమ్ కార్డు రద్దు చేయడం సహా.. దానిని వినియోగించిన ఫోన్ కూడా పనిచేయకుండా చేస్తామని.. ఏఐ అండ్ డీఐయూ డైరెక్టర్ జనరల్ ముకేశ్ మంగళ్ తెలిపారు. అంటే సిమ్‌తో పాటుగా ఫోన్ కూడా ఇకపై పనిచేయదన్నమాట. భారత్‌లో 1.92 కోట్ల మంది వరకు 9 సిమ్ కార్డుల పరిమితికి మించి కనెక్షన్లు తీసుకోగా.. వీరిలో చాలా మంది సర్వీస్ ప్రొవైడర్లకు ఇచ్చిన డేటాలో చాలా తప్పులున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే ప్రజలకు తెలియకుండానే.. వారి పేరిట తీసుకునే సిమ్ కార్డుల్ని గుర్తించి.. వాటిని రద్దు చేయించేందుకు సంచార్ సాతీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ నంబర్లపై దర్యాప్తు సహా ఇతర చర్యలకు ఇప్పటికే సర్వీస్ ప్రొవైడర్లకు డెడ్‌లైన్ విధించింది. వీటిని పూర్తి చేసే క్రమంలోనే పెద్ద సంఖ్యలో సిమ్ కార్డులు డిస్ కనెక్ట్ అవుతాయని భావిస్తోంది ప్రభుత్వం. ఈ మొత్తం ఆపరేషన్‌లో సంస్థ ఇతర చట్ట సంస్థలతో కలిసి పనిచేస్తోంది. దాదాపు 1.8 లక్షల వరకు మొబైల్ హ్యాండ్‌సెట్స్ పనిచేయకుండా చేసినట్లు అధికారులు చెబుతున్నారు. మరోవైపు తమిళనాడు డీజీపీ శంకర్ జివాల్ మాట్లాడుతూ.. 90 శాతం వరకు సైబర్ నేరాలకు తప్పుడు సిమ్‌కార్డుల్నే వాడుతున్నట్లు పేర్కొన్నారు. పోలీసులు తమను ట్రాక్ చేసేందుకు వీల్లేకుండా వీటిని ఉపయోగిస్తున్నారని చెప్పారు.

# జాబిల్లి ఆవలివైపునకు చైనా రాకెట్.. భారత్ సహా పొరుగు దేశాలు ఆందోళన!



పొరుగు దేశం చైనా చేపట్టిన అంతరిక్ష ప్రయోగాలు పొరుగు దేశాలను తీవ్ర కలవరానికి గురిచేస్తున్నాయి. ఆ దేశం చేపట్టిన ప్రయోగాల వల్ల తమ భూభాగంపై ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నాయి. ఉపగ్రహాలు, రాకెట్లు నియంత్రణ కోల్పోయి భూ వాతావరణంలోకి ప్రవేశించినప్పుడు శిథిలాలు పొరుగు దేశాల్లో కూలిపోయిన సందర్భాలు ఉన్నాయి. తాజాగా, చైనా ఓ భారీ ప్రయోగం చేపట్టింది. ఏకంగా చంద్రుడి చీకటి ప్రాంతానికి రాకెట్‌ను పంపడం గమనార్హం. జాబిల్లి ఆవలి ప్రదేశంలోకి చైనా ఓ ఉపగ్రహాన్ని ప్రయోగించింది. చైనా నేషనల్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ ప్రకారం.. బుధవారం ఉదయం హైనాన్స్ ప్రావిన్సుల నుంచి లాంగ్ మార్చ్ 8 రాకెట్ ద్వారా క్యూకియావ్–2 అనే 1.2 టన్నుల బరువున్న శాటిలైట్‌ను పంపారు. భవిష్యత్తులో చంద్రుడిపై ప్రయోగాలకు సంబంధించిన సమాచారాన్ని భూమిపైకి పంపేందుకు దీనిని డ్రాగన్ వినియోగించనుంది. సాధారణంగా చంద్రుడిపై మనకు కనిపించే భాగం నుంచి భూమిపైకి సమాచారం పంపడం సులువు. కానీ, చీకటిగా ఉండే ఆవలి భాగం నుంచి కమ్యూనికేషన్లను నెలకొల్పడం అసాధ్యం. కానీ, చైనా ప్రమాదకర ప్రయోగం నిర్వహించింది. తాజాగా, ప్రయోగించిన క్యూకియావ్–2 చంద్రుడి చుట్టూ పరిభ్రమిస్తూ.. వచ్చే మే నెలలో చేపట్టనున్న ఛాంగీ–6 మిషన్ నుంచి సంకేతాలను భూమిపైకి చేరవేయాల్సి ఉంటుంది. ఛాంగీ ప్రాజెక్టులో భాగంగా చంద్రుడి అవతలివైపు ఉన్న మట్టి, ఇతర ఖనిజాల నమూనాలను చైనా సేకరించనుంది. 2026లో ప్రయోగించే లక్ష్యాన్ని నిర్దేశించుకున్న ఛాంగీ–7, 2028లోని ఛాంగీ–8కు కూడా ఈ ఉపగ్రహం సహకారం అందిస్తుంది. అంతేకాదు, జాబిల్లిపైకి తలపెట్టిన మానవసహిత యాత్రలకు, ఇతర గ్రహాలపై కార్యకలాపాల నిర్వహణకు కమ్యూనికేషన్స్‌ను చైనా దీని నుంచే నిర్వహించనుంది. ఎనిమిదేళ్ల జీవితకాలంతో క్యూకియావ్‌ను రూపొందించింది. తాజా ప్రయోగంలోనే తియాండు–1,2 అనే మినీ ఉపగ్రహాలను కూడా పంపింది. కమ్యూనికేషన్ నెట్‌వర్క్ సమూహాన్ని ఏర్పాటు సాధ్యాసాధ్యాలను వీటి ద్వారా పరీక్షించనుంది. చంద్రుడి దక్షిణ ధ్రువంలో నిర్మించ తలపెట్టిన ల్యాబొరేటరీకి ఇవి నేవిగేషన్, రిమోట్‌సెన్సింగ్, కమ్యూనికేషన్ సేవలను అందిస్తాయి. 2019లో చంద్రుని ఆవలివైపు అడుగుపెట్టిన మొదటి, ఏకైక దేశంగా చైనా అవతరించింది. దీనికి కొనసాగింపు ఛాంగీ–6 మిషన్. అక్కడ నుంచి నమూనాలను సేకరించి భూమికి తిరిగి పంపడానికి ప్రయత్నం చేస్తోంది. ఈ దశాబ్దం చివరినాటికి చంద్రుడిపై మానవుల్ని పంపే మిషన్లపై అమెరికా, చైనాలు పనిచేస్తున్నాయి. క్యూకియావ్–2 కూడా ఛాంగీ–6లో భాగమే. ఈ ఏడాదిలో 100 మిషన్లను చైనా ప్లాన్ చేసింది. గతేడాదితో పోల్చితే ఇది 40 శాతం అధికం. ప్రభుత్వ యాజమాన్యంలోని స్పేస్ కాంట్రాక్టర్ చైనా ఏరోస్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ కార్పొరేషన్ దాదాపు 70 ప్రయోగాలను నిర్వహిస్తుంది. మిగిలినవి చైనా స్పేస్ స్టార్టప్‌లు చేపడతాయి. చైనా నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్‌కు సమర్పించిన నివేదికలో వాణిజ్య అంతరిక్ష ప్రయాణాన్ని ఒక ప్రధాన అభివృద్ధి చెందుతున్న పరిశ్రమగా గుర్తించినట్టు చైనా ప్రీమియర్ లీ కియాంగ్ అన్నారు. అయితే, ఆ కార్యకలాపాలు పొరుగు దేశాలతో ఉద్రిక్తతలను మరింత తీవ్రతరం చేస్తాయి. అలాగే, రాకెట్ శిథిలాలు కూడా ఆ దేశాల్లో కూలిపోయే ప్రమాదం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. బుధవారం ప్రయోగించిన లాంగ్ మార్చ్ 8 రాకెట్ శిథిలాలు తమ దేశ దక్షిణ భాగం పనయ్ దీవుల్లో కూలిపోయినట్టు గుర్తించామని ఫిలిప్పీన్స్ స్పేస్ ఏజెన్సీ ధ్రువీకరించింది. అంతేకాదు, రాకెట్ ఎగువ దశలు నియంత్రణ కోల్పోయి వాతావరణంలోకి ప్రవేశించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది.

# ప్రపంచంలోనే సంతోషకరమైన దేశంగా మళ్లీ అదే.. భారత్ స్థానం ఎక్కడంటే?



గత దశాబ్ద కాలం నుంచి ప్రపంచంలోని సంతోషకరమైన దేశాల జాబితాను రూపొందిస్తుండగా.. వరుసగా ఏడో ఏడాది నార్డిక్ దేశం ఫిన్‌లాండ్ టాప్‌లో నిలిచింది. 2018 నుంచి వరుసగా ఫిన్‌లాండ్ మొదటి స్థానంలో నిలవడం పట్ల ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. నార్డిక్ దేశంలోని 5.5 మిలియన్ల మంది ప్రజలు తమను తాము నిశ్చలంగా విచారానికి గురయ్యే వారిగా అభివర్ణించుకుంటారు. బహిరంగంగా ఆనందాన్ని ప్రదర్శించడాన్ని అనుమానంతో చూస్తారని అంగీకరించారు. ఈ జాబితాలో టాప్ 10లో ఐరోపా దేశాలే ఉన్నాయి. ప్రపంచంలోనే సంతోషకరమైన దేశాల జాబితాలో మరోసారి ఫిన్‌లాండ్ మొదటి స్థానం దక్కించుకుంది. మొత్తం 143 దేశాల జాబితాలో ఫిన్‌లాండ్ తొలిస్థానంలో నిలవడం వరుసగా ఇది ఏడోసారి కావడం చెప్పుకోదగ్గ అంశం. 2018 నుంచి ఆ దేశం అగ్రస్థానం సాధిస్తూ వస్తోంది. ఇక, ఈ జాబితాలో భారత్ 123వ స్థానంలో నిలిచింది. గతేడాది కూడా భారత్ ఇదే స్థానంలో నిలవడం గమనార్హం. ఇక, తాలిబన్ల అరాచక పాలనలో మగ్గిపోతున్న అఫ్గనిస్థాన్ అట్టడుగున ఉంది. అత్యంత సంతోషంగా ఉన్న మొదటి పదింటిలోనూ నార్డిక్ దేశాలుగా పిలిచే ఉత్తర ఐరోపాలోని ఫిన్‌లాండ్ తర్వాత డెన్మార్క్,ఐస్‌లాండ్, స్వీడన్ నిలిచాయి. గత పదేళ్లుగా ఈ జాబితాను రూపొందిస్తుండగా.. తొలిసారి అమెరికా, జర్మనీలు టాప్ 20లో చోటుదక్కించుకోలేకపోయాయి. అమెరికా 23, జర్మనీ 24వ స్థానంలో నిలిచాయి. అనూహ్యంగా కోస్టారికా, కువైట్‌లో టాప్ 20లో చేరాయి. ఆ రెండు దేశాలు వరుసగా 12, 13 స్థానాల్లో నిలవడం విశేషం. ప్రపంచంలోని అతిపెద్ద దేశాలు సంతోషకరమైన దేశాల జాబితాలోని టాప్‌లో చేరలేదని నివేదిక పేర్కొంది. 'టాప్–10లో నిలిచిన నెదర్లాండ్, ఆస్ట్రేలియాలో మాత్రమే జనాభా 15 మిలియన్లకుపైగా ఉంది.. టాప్–20లో ఉన్న కెనడా, యూకేలో 30 మిలియన్లకుపైగా జనాభా ఉన్నారు' అని వ్యాఖ్యానించింది. అఫ్గనిస్థాన్, లెబనాన్, జోర్డాన్‌లో సంతోషం 2006–2010 మధ్య గణనీయంగా తగ్గుతుంటే.. సెర్బియా, బల్గేరియా, లాత్వియాల్లో పెరుగుదల సూచించింది. మూడు సంవత్సరాల వ్యవధిలో సగటు డేటా ఆధారంగా సున్నా నుంచి 10 వరకు హ్యాపీనెస్ స్కోర్‌ను కేటాయిస్తాయి. జీడీపీ, సామాజిక మద్దతు, వ్యక్తిగత స్వేచ్ఛ,దాతృత్వం, ఆయుర్దాయం, అవినీతి స్థాయిలను జాబితాలో పరిగణనలోకి తీసుకుని ర్యాంకింగ్ ఇస్తారు. ఫిన్లాండ్‌లోని హెల్సింకి యూనివర్సిటీకి చెందిన రిసెర్చర్ జెన్నిఫెర్ డీ పోలో మాట్లాడుతూ... ప్రకృతితో సన్నిహిత సంబంధం, ఆరోగ్యకరమైన పని–జీవిత సమతౌల్యత ఫిన్లాండ్ ప్రజల జీవిత సంతృప్తికి దోహదపడ్డాయని చెప్పారు. 'అదనంగా విజయవంతమైన జీవితం అంటే ఏమిటో మరింత సాధించగల అవగాహన కలిగి ఉండొచ్చు.. ఉదాహరణకు అమెరికాతో పోలిస్తే ఆర్థిక ప్రయోజనం తరుచూ సమానంగా ఉంటుంది' ఆమె చెప్పారు. బలమైన సంక్షేమ సమాజం, ప్రభుత్వ అధికారులపై నమ్మకం, తక్కువ స్థాయి అవినీతి, ఉచిత వైద్యం, విద్య కూడా కీలకమని పేర్కొన్నారు. ఫిన్‌లాండ్ సమాజం విశ్వాసం, స్వేచ్ఛ, ఉన్నత స్థాయి స్వయంప్రతిపత్తితో నిండిపోయింది' అని డి పోలా అన్నారు. ఈ ఏడాది నివేదిక కూడా ప్రపంచంలోని చాలా ప్రాంతాలలో యువతరం సంతోషంగా ఉన్నారని తెలిపింది. కానీ, ప్రాంతాలవారీగా వ్యత్యాసం ఉందని చెప్పింది. ఉత్తర అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లో 30 ఏళ్లలోపు యువతలో 2006–10 నుంచి సంతోషం తగ్గిపోగా.. పెద్దవయస్కులు సంతోషంగా ఉన్నారు. దీనికి విరుద్ధంగా మధ్య, తూర్పు ఐరోపాలో అన్ని వయసులవారిలో సంతోషం పెరిగింది. మధ్య ఐరోపాలోనూ ఇదే పరిస్థితి ఉంది. ఐరోపా తప్ప ప్రతి ప్రాంతంలోనూ సంతోషంలో వ్యత్యాసం పెరుగుతోందని, ఇది ఆందోళన కలిగించే పరిణామమని ఆథర్స్ వ్యాఖ్యానించారు.

# కూలిపోయిన బంగారు గని..



తవ్వకాలు జరుపుతుండగా ఒక్కసారి బంగారు గని కూలిపోయి, కార్మికులు అందులో చిక్కుకున్నాడు. ఊహించని ప్రమాదంతో భయాందోళనకు గురైన కార్మికులు... కేకలు వేశాయి. రష్యాలోని తూర్పు సైబీరియా ప్రాంతంలో మంగళవారం సాయంత్రం జరిగిన ఈ ఘటనలో 13 మంది శిథిలాల కింద చిక్కుకుపోయారు. అయితే, లోపల 15 మంది ఉండొచ్చని స్థానికులు చెబుతున్నారు. వీరి క్షేమ సమాచారం గురించి తెలియరాలేదు. ఆక్సిజన్ అందజేయడానికి ఏర్పాట్లు చేశారు. కమ్యూనికేషన్ నెలకొల్పినట్టు మాత్రం తెలిపారు. బంగారు గనుల్లో తవ్వకాలు జరుపుతుండగా ఊహించని ప్రమాదం సంభవించింది.

ఒక్కసారిగా గనులు కూలిపోవడంతో లోపలి 12 మందికిపైగా కార్మికులు చిక్కుకున్నారు. ఈ దుర్ఘటన రష్యాలోని తూర్పు సైబీరియా ప్రాంతంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. అముర్ ప్రాంతంలో గల జైస్క్ జిల్లాలోని పయనీర్ మైన్ ఒక్కసారిగా కుప్పకూలిపోయినట్టు అధికారులు తెలిపారు. ప్రమాదంలో 13 మంది కార్మికులు చిక్కుకుపోయినట్లు వెల్లడించారు. అయితే, లోపల 15 మంది ఉండొచ్చని ప్రాంతీయ ప్రాసిక్యూటర్ కార్యాలయం తెలిపింది. వారంతా దాదాపు 410 అడుగుల లోతున చిక్కుకున్నట్టు పేర్కొంది. గని ప్రమాదం గురించి సమాచారం అందుకున్న అధికారులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారని వివరింరించింది. కమ్యూనికేషన్‌ను పునరుద్ధరించి లోపలి చిక్కుకున్నవారితో మాట్లాడేందుకు ప్రయత్నిస్తున్నట్టు చెప్పింది. ప్రస్తుతం అక్కడ రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. లోపలికి ఆక్సిజన్ సరఫరా నిలిచిపోకుండా ఏర్పాట్లు చేసినట్టు రష్యా మీడియా తెలిపింది. కాగా, రష్యాలో అతిపెద్ద బంగారు గనుల తవ్వకాలు నిర్వహించే సంస్థల్లో పయనీర్ మైన్ ఒకటి అని రాయిటర్స్ నివేదించింది. ఇదిలా ఉండగా, గనిలో ప్రమాదానికి గల కారణాలు మాత్రం ఇంకా తెలియరాలేదు. కానీ, రష్యాలో ఇటువంటి ప్రమాదాలు సర్వసాధారణం. భద్రతాపరమైన చర్యలు తీసుకోకపోవడంతోనే గనులు కూలిపోయిన ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. నిబంధనలను ఉల్లంఘించడం వల్లే తాజా ఘటన జరిగినట్టు తెలుస్తోంది. కాగా, గతవారం ఆస్ట్రేలియాలోనూ ఓ బంగారు గని కూలిన ప్రమాదంలో ఒకరు చనిపోగా.. మరో 29 మంది గాయపడ్డారు. లోపలి చిక్కుకున్న వారిని తీసుకొచ్చేందుకు భారీ ఆపరేషన్ చేపట్టారు.

# మీ పిల్లలు మొండిగా తయారయ్యారా..






మూడు నాలుగేళ్లు వచ్చేవరకూ పిల్లలు చేసే పనులన్నీ ముద్దు ముద్దుగా అనిపిస్తాయి. అయితే ఆ తర్వాత అలానే గారాబం చేస్తుంటే.. వాళ్లు చేసే పనులు మితిమీరుతుంటాయి. చెప్తే వినకపోవడం, మంచి మాటలు చెవికెక్కించుకోకపోవడం, వాళ్లు చెప్పేది-చేసేదే కరక్ట్ అన్న ధోరణి కనిపిస్తుంటుంది. ఇలానే కొనసాగితే.. భయపెట్టినా.. కొట్టినా మాట వినరు. పిల్లలు మొండిగా ఉంటే.. ప్రత్యక్షంగా వాళ్లే కాదు.. పరోక్షంగా తల్లిదండ్రులూ ఇబ్బందిపడాల్సి ఉంటుంది. మీ పిల్లలు మొండిగా ప్రవర్తిస్తుంటే.. ఎలా కంట్రోల్ చేయాలో ఈ స్టోరీలో చూద్దాం. అతి గారాబం వద్దు.. చాలా మంది తల్లిదండ్రులు పిల్లలు కోరిందల్లా ఇస్తూ ఉంటారు, ఏం చేసినా చూసీ చూడనట్లుగా వదిలేస్తుంటారు. అయితే ఈ అతిగారాబమే వాళ్లను మొండిగా తయారు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. మీ పిల్లలకు అవసరమైన వస్తువులైతే.. స్థోమతకు తగ్గట్లు కొనివ్వండి. లేదంటే నో చెప్పడానికి వెనుకాడొద్దు. దానికి కారణం కూడా వాళ్లకు అర్థం అయ్యేట్లు చెప్పండి.

ఆ కోపం వారిపై వద్దు.. ఆఫీస్ సమస్యలు, కుటుంబ సమస్యల కారణంగా తలెత్తే ఒత్తిళ్లను పిల్లలపై చూపే పేరెంట్స్ చాలామందే ఉంటారు. దీనివల్ల పిల్లల మనసు ఎంతో నొచ్చుకుంటుంది. మీ కోపం పిల్లల మనసులో నెగటివ్ ప్రభావం చూపుతుంది. ఇది వారికి క్రమంగా మ్నొండిగా మారుస్తుంది.

కొట్టొద్దు.. పిల్లల ప్రవర్తన ఒక్కోసారి మనకు నచ్చకపోవచ్చు. అలాంటప్పుడు వారిని తిట్టో, కొట్టో మార్చుకోవచ్చనుకుంటారు చాలామంది తల్లిదండ్రులు. నిజానికి దీనివల్ల వాళ్లు మరింత మొండిగా తయారయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి మీరే ఓపిక వహించి వారికి విషయాన్ని సున్నితంగా వివరించాలి. ప్రేమగా చెప్పండి.. క్రమశిక్షణ పేరుతో ప్రతి చిన్నదానికీ పిల్లలకు పనిష్మెంట్ ఇవ్వడం మంచిది కాదు. అది వారిలో మొండితనాన్ని పెంచుతుంది. తల్లిదండ్రులేది చెప్పినా దానికి వారు వ్యతిరేకంగా ఆలోచిస్తారు. మంచి ప్రవర్తన, సమయపాలనపై అవగాహన కలిగించాలి. ప్రేమగా, మృదువుగా మాట్లాడితేనే పిల్లలు వింటారు. తప్పుఒప్పులు వివరించండి.. పిల్లల ప్రవర్తన ఒక్కోసారి మనకు నవ్వు తెప్పిస్తుంటుంది. ముఖ్యంగా వాళ్లకు తెలియక చేసిన కొన్ని తప్పులు సరిదిద్దడానికి బదులు మనం నవ్వామంటే.. వాళ్లు అదే కరెక్ట్ అనే భావనలోకి వెళ్లిపోతారు. కాబట్టి తప్పొప్పుల గురించి వారికి నెమ్మదిగా వివరించి చెప్పాలి.

# అన్‌వాంటెడ్ హెయిర్‌ని దూరం చేసే ప్యాక్







అందంగా ఉండడమంటే ఎవరికి ఇష్టముండదు చెప్పండి. స్కిన్ కేర్ అనేది చాలా ముఖ్యం. చర్మాన్ని కాపాడుకోవాలంటే మంచి పోషకాహారం తీసుకోవాలి. వయసు పెరిగే కొద్దీ చాలా మందికి కొన్ని సమస్యలు వస్తాయి. హార్మోన్ల మార్పుల కారణంగా ముఖంపై అవాంఛిత రోమాలు కూడా ఉంటాయి. ముఖ్యంగా ఆడపిల్లల్లో ఇది చాలా ఇబ్బందిగా ఉంటుంది. వీటిని తీసుకునేందుకు లేజర్ ట్రీట్‌మెంట్ తీసుకోవడం చేస్తుంటారు. అయితే, ఇది ఖర్చుతో కూడుకున్న పని. ఎలాంటి ఖర్చులేకుండా కొన్ని టిప్స్ పాటించడం వల్ల అవాంఛిత రోమాలు దూరమవుతాయి.

ఓట్స్‌తో.. ఓట్స్ కూడా స్కిన్ ప్రాబ్లమ్స్‌ని దూరం చేస్తుంది. ఇది స్కిన్‌ని ఎక్స్‌ఫోలియేట్ చేయడంతో పాటు మురికిని తొలగిస్తుంది. పండ్లలోని అనేక భాగాలు చర్మ సంరక్షణకు చాలా ముఖ్యమైనవి. ఓట్స్ 2 టేబుల్ స్పూన్ల పరిమాణంలో తీసుకుని పొడి చేయాలి. ఇందులో అరటిపండుని గుజ్జులా చేయాలి. ముఖానికి అప్లై చేసి 15 నిమిషాల బాగా మసాజ్ చేయాలి. ఆరిన తర్వాత క్లీన్ చేయాలి.

తెల్లసొన, బియ్యం పిండి.. కోడిగుడ్డులో తెల్లసొన, బియ్యంపిండి చర్మ సంరక్షణకు చాలా మంచిది. ఓ చిన్న గిన్నెల్లో గుడ్డుని పగులగొట్టండి. అందులో తెల్లసొన తీసి అందులోని బియ్యంపిండిని కలపండి. పేస్టులా చేసి ముఖానికి అప్లై చేసి 20 నిమిషాల తర్వాత క్లీన్ చేయండి...

నిమ్మ.. అవాంఛిత రోమాలు దూరం చేయడంలో నిమ్మ బాగా హెల్ప్ చేస్తుంది. ముందుగా రెండు టేబుల్ స్పూన్ల చక్కెర, నిమ్మరసం బాగా కలపాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని సుమారు మూడు నిమిషాలు వేడి చేసి కొద్దిగా నీరు పోసి కలపండి. ఇది మందంగా ఉంటే మరింత నీరు పోసి వ్యాక్స్‌లా చేయండి. దీనిని గోరువెచ్చగా ఉన్నప్పుడే ముఖానికి అప్లై చేయాలి వాక్సింగ్ స్ట్రిప్స్ దానిపై పెట్టి ప్రెస్ చేసి ఒకేసారి లాగండి. ఇది జుట్టు పెరిగే దానికి అపోజిట్ డైరెక్షన్‌లో చేయండి.

బొప్పాయిపండుతో.. స్కిన్ ప్రాబ్లమ్స్‌ని దూరం చేయడంలో పపైన్ అనే ఎంజైమ్ బాగా పనిచేస్తుంది. ఇది వెంట్రుకల కుదుళ్ళని విచ్ఛిన్నం చేసి జుట్టు పెరుగుదలని ఆపుతుంది. కాబట్టి, బాగా పండిన బొప్పాయి పండు గుజ్జుని తీసుకుని అందులో కొద్దిగా పసుపు వేసి పేస్టులా చేయండి. దీన్ని ముఖానికి అప్లై చేసి 15 నుంచి 20 నిమిషాల పాటు మసాజ్ చేయాలి. ఆ తర్వాత నీటితో క్లీన్ చేయాలి. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం.

# తినకుండా ఎక్సర్‌సైజ్ చేయాలా..




చాలా మంది ఉదయాన్నే ఖాళీ కడుపుతో వర్కౌట్ చేస్తారు. మహా అయితే నీటిని మాత్రమే తీసుకుంటారు. ఇలా చేయడం మంచిదేనా తెలుసుకోండి. వర్కౌట్ చేయడం మంచిది. కానీ, అది ఎప్పుడు చేయాలి. ఎలా చేయాలనేది తెలిసి ఉండాలి. ఉదయాన్నే ఎక్కువ మంది పరగడుపున వర్కౌట్ చేస్తారు. రాత్రి నుంచి ఏం తినకుండా దాదాపు 10 నుంచి 14గంటల తర్వాత వర్కౌట్ చేస్తారు. దీనినే ఫాస్టెడ్ వర్కౌట్ అంటారు. మరికొంతమంది బ్రేక్‌ఫాస్ట్ చేసి వర్కౌట్ చేస్తారు. ఇందులో ఏది మంచిదో తెలుసుకోండి.

ఖాళీ కడుపుతో.. ఏం తినకుండా వర్కౌట్ చేస్తే బాడీలోని కొలెస్ట్రాల్ తగ్గుతుందని చాలా మంది అనుకుంటారు. కానీ, ఇది శరీరం స్పందించే తీరుపై ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఒక్కొక్కరి శరీరం ఒక్కోలా పనిచేస్తుంది.

తినకుండా వర్కౌట్.. ఏం తినకుండా వర్కౌట్ చేసినప్పుడు ఇన్సులిన్ స్థాయిలు సాధారణంగా తక్కువగా ఉంటాయి. ఇది మీ బాడీని శక్తి కోసం నిల్వ చేసి కొవ్వుని కరిగించే ప్రయత్నం చేస్తుంది. ఇది బరువు తగ్గడంలో హెల్ప్ చేస్తుంది. కొన్ని అధ్యయనాలు వర్కౌట్స్ ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తాయని సూచిస్తున్నాయి. చాలా మంది బ్రేక్‌ఫాస్ట్ చేయడం కంటే ముందుగానే ఖాళీ కడుపుతో వర్కౌట్ చేస్తే తేలిగ్గా, ఈజీగా వర్కౌట్ చేయొచ్చు అని అనుకుంటారు. శక్తి తగ్గుతుంది.. పరగడుపున వర్కౌట్ చేస్తే కొంతమందికి శక్తి తగ్గుతుంది. ఇది వర్కౌట్ సరిగ్గా చేయకుండా అడ్డుకుంటుంది. ఖాళీ కడుపుతో చేస్తే ఎక్కువ ఎఫర్ట్‌తో చేసే వర్కౌట్స్ చేయడం కుదరదు. ఇది మీరు కూడా అనుభవించే ఉంటారు. కొద్దిగా




తిని.. ఖాళీ కడుపుతో వర్కౌట్ చేయడం కొంతమందికి నచ్చొచ్చు. కొంతమందికి నచ్చకపోవచ్చు. అలాంటప్పుడు మీరు వర్కౌట్‌కి ముందు తేలికపాటి ఫుడ్ తినాలి. అవి నట్స్, గ్రెయిన్స్, ఏవైనా పండ్లు ఇలా తింటే పోషకాలు నిండి మీకు హెల్ప్ అవుతుంది. బరువు తగ్గాలను కుంటే.. మీరు బరువు తగ్గాలని వర్కౌట్ చేయాలనుకుంటే తక్కువ ఎఫెక్ట్‌తో ఉన్న వర్కౌట్ చేయండి. అదే విధంగా హైడ్రేటెడ్‌గా ఉండాలి. కాబట్టి, మీరు వర్కౌట్‌కి ముందు, చేసేటప్పుడు, తర్వాత నీరు తాగడం మంచిది. వర్కౌట్ తర్వాత.. కండరాల బలానికి, గ్లైకోజెన్ నిల్వలు తిరిగి పొందేందుకు ప్రోటీన్, కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉన్న పోషకాహారం తీసుకోండి. బరువు తగ్గడానికి ఖాళీ కడుపుతో వర్కౌట్ చేయడం ఒక్కటే మార్గమని, ఇది మీకు ఇబ్బందిగా అనిపిస్తే హాయిగా ఏదైనా తిని వర్కౌట్ చేయడం మంచిది.

# లంగ్స్ ప్రాబ్లమ్స్ రాకుండా...



ప్రపంచ ఊపిరితిత్తుల దినోత్సవం సందర్భంగా ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి. ఎలాంటి సమస్యలు వస్తాయి. వీటిని ఎలా గుర్తించాలి. ఇలాంటి పూర్తి వివరాలన్నీ డా. శ్రీనివాసన్ (వి. కన్సల్టెంట్ అండ్ ఇంటర్వెన్షనల్ పల్మోనాలజిస్ట్, గ్లెనెగల్స్ హెల్త్ సిటీ) ఏం చెబుతున్నారో చూద్దాం. దీని వల్ల ఊపిరితిత్తులని ముందునుంచి కాపాడుకోవచ్చు.

ఊపిరితిత్తుల పనితీరు.. ఊపిరితీసుకోకుండా బ్రతకడం చాలా కష్టం. ఊపిరి పీల్చుకోవడానికి, వదులడానికి ఊపిరితిత్తులు చాలా ముఖ్యం. అయితే, కొన్ని సమస్యలు ఊపిరితిత్తుల పనితీరుకి అడ్డుపడతాయి. అవి




ఆస్తమా, టీబీ, క్షయ, అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్, స్లీప్ ఆప్నియా, న్యూ మోనియా ఇన్‌ఫెక్షన్, శ్వాస ఆడకపోవడం, రెస్ట్ లేకపోవడం, అలసట వంటివి ఉంటాయి. చాలా సందర్భాల్లో ఇన్ఫెక్షన్ అనేది గాలితో వస్తుంది. గాలిని పీలుస్తారు. క్రమంగా ఊపిరితిత్తులపై ఎఫెక్ట్ పడి న్యూమోనియా వస్తుంది.

ఎప్పుడు సమస్య.. సమస్య రావడానికి చాలా కారణాలు ఉన్నాయి. ధూమపానం, కాలుష్యం, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు అన్ని దేశాల్లో ప్రజలను ప్రభావితం చేస్తాయి. అయితే, అవగాహన లేకపోవడం, సరైన లైఫ్‌స్టైల్ లేకపోవడం, వాయు కాలుష్యం, కెమికల్స్, సరిగ్గా లేని వాతావరణంలో ఉండడం, ధూమానం, వాయుకాలుష్యం , వాతావరణం మార్పుల కారణంగా ఊపిరితిత్తుల సమస్యలు వస్తాయి. వీటి నుంచి మనల్ని మనం కాపాడుకోవాలంటే కొన్ని టిప్స్ పాటించాలి. అవేంటో తెలుసుకోండి.

పొల్యూషన్ కంట్రోల్.. లంగ్స్ హెల్దీగా ఉండేందుకు పొల్యూషన్‌కి దూరంగా ఉండాలి. పర్యావరణం పరిశుభ్రంగా ఉంటేనే మనం, మన లంగ్స్‌ని కాపాడుకోవచ్చు. ఎందుకంటే, లంగ్స్ ద్వారా శ్వాస బాడీలోకి వెళుతుంది. ఊపిరితిత్తులు ఏం చేస్తాయంటే బయటి కాలుష్య కారకాలను ఫిల్టర్ చేసి లోపలికి పంపడం, కానీ, కొన్ని కంటికి కనిపించని కారకాలు లోపలికి వెళ్ళినప్పుడు సమస్యలు మొదలవుతాయి. ముఖ్యంగా ఫ్యాక్టరీస్ నుంచి వచ్చే కెమికల్స్ విషయంలో కొన్ని చట్టాలు ఉన్నా, వాటిని ఎవరూ పట్టించుకోవడం లేదు. దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాలి.


ఇంట్లో ఏం చేయొచ్చు.. అదే విధంగా ఇంట్లోనూ కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అలర్జీ, దుమ్ము, శిలీంధ్రాలు పెరగకుండా చూసుకోవాలి. అందుకోసం ఇంటిని ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలి. దోమలు లేకుండా చూసుకోవాలి. వీటికోసం కెమికల్స్ రాసిన లిక్విడ్స్ వాడాల్సిన అవసరం లేదు. నేచురల్‌గా దూరం చేయండి. వీటితో పాటు ఇంట్లోనూ మంచి స్మెల్ రావడం కోసం రకరకాల ఫ్రెషనర్స్, ఫ్లోర్ క్లీనింగ్ లిక్విడ్స్ వాడతారు. ఇవి కూడా నేచురల్‌వి అయితే మంచిది.


ట్రీట్‌మెంట్.. ఈ సమస్యని ముందుగానే గుర్తించాలి. ఎక్కువ రోజులు అయితే, బాడీ మొత్తం ఈ సమస్య పాకుతుంది. అందుకే ముందు నుంచే ఈ సమస్య రాకుండా చూసుకోవాలి. ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. పొగత్రాగడం తగ్గించాలి. పొగాకుకి దూరంగా ఉండాలి. హెల్దీ వెయిట్ మెంటెయిన్ చేయాలి. దీనికోసం వర్కౌట్ చేయాలి. బరువు తగ్గించాలి. బరువు పెరగడం స్లీప్ ఆప్నియా కు కారణమవుతుంది. ఏదైనా వర్కౌట్ చేయడం అలవాటు చేసుకోండి. కాలుష్యానికి దూరంగా ఉండండి ఇంట్లో అలర్జీలు, దుమ్ము, శిలీంధ్రాల అభివృద్ధిని తగ్గించండి. న్యూమోనియా వ్యాక్సినేషన్ తీసుకోండి. ప్రతి సంవత్సరం కూడా సెప్టెంబర్ నుండి డిసెంబర్ టైమ్‌లో కచ్చితంగా వ్యాక్సిన్స్ ఇస్తారు. నిపుణుల సలహాతో వీటిని తీసుకోవచ్చు. వీటి కారణంగా ఫ్యూచర్‌లో వచ్చే సమస్యల్ని దూరం చేసుకోవచ్చు. కాబట్టి, ముందు నుంచి ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.

పొల్యూషన్ కంట్రోల్.. లంగ్స్ హెల్దీగా ఉండేందుకు పొల్యూషన్‌కి దూరంగా ఉండాలి. పర్యావరణం పరిశుభ్రంగా ఉంటేనే మనం, మన లంగ్స్‌ని కాపాడుకోవచ్చు. ఎందుకంటే, లంగ్స్ ద్వారా శ్వాస బాడీలోకి వెళ్తుంది. ఊపిరితిత్తులు ఏం చేస్తాయంటే బయటి కాలుష్య కారకాలను ఫిల్టర్ చేసి లోపలికి పంపడం, కానీ, కొన్ని కంటికి కనిపించని కారకాలు లోపలికి వెళ్ళినప్పుడు సమస్యలు మొదలవుతాయి.

# పడుకునే ముందు వాము నీటిని తాగితే...





వాముని చాలా మంది వంటల్లో ఎక్కువగా వాడతారు. కొంతమందికి వీటిలోని గొప్ప గుణాలు తెలుసు కాబట్టి, వీటిని అనేక సమస్యల్ని దూరం చేసేందుకు వాడతారు. వీటిని రోజువారీ మన ఆహారంలో కూడా తీసుకోవచ్చు. రాత్రి పడుకునే ముందు వాముని తీసుకుంటే చాలా లాభాలు ఉన్నాయి. మరి ఎలా తీసుకోవాలి, తీసుకుంటే ఏమేం లాభాలు ఉన్నాయో పూర్తి వివరాలు తెలుసుకోండి.

పంటి నొప్పి.. అదే విధంగా వాము వాటర్ పంటి నొప్పిని తగ్గిస్తుంది. ఇందుకోసం వాము పొడిని ఆలివ్ ఆయిల్ కొద్దిగా, గోరువెచ్చని నీటితో కలిపి తాగితే పంటి నొప్పి తగ్గడమే కాకుండా నోటి దుర్వాసన కూడా దూరమవుతుంది. దీంతో పాటు నోటి పరిశుభ్రతలో కూడా హెల్ప్ చేస్తుంది.

పీరియడ్స్ నొప్పి.. అదే విధంగా వాము నీటిని తాగడం వల్ల మహిళలకి పీరియడ్స్ టైమ్‌లో వచ్చే తిమ్మిర్లు, కడుపు నొప్పి దూరమవుతుంది. పొత్తి కడుపు కూడా చాలా వరకూ తగ్గుతుంది. కాబట్టి, ఈ వాటర్‌ని తాగడం మంచిది. బరువు తగ్గడం.. ఇలా రాత్రి పడుకునే ముందు వాము నీటిని తాగడం వల్ల బరువు కూడా తగ్గుతారు. ఇందుకోసం పొడినైనా వాడొచ్చు. లేదా వాముని డైరెక్ట్‌గా తీసుకోవచ్చు. వాముని కప్పున్నర నీటిలో వేసి మరిగించి కప్పు అయ్యే వరకూ ఉంచండి. దీనిని ఫిల్టర్ చేసి తాగాలి. ఇలా రెగ్యులర్‌గా చేస్తే బరువు కూడా తగ్గుతారు. రాత్రి పడుకునే ముందు ఇలా గోరువెచ్చని నీటిలో వాము పౌడర్‌ని కలిపి తాగడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. సాధారణంగా కడుపు ఉబ్బరం, త్రేన్పులు, జీర్ణ సమస్యల్ని దూరం చేయడంలో ఈ వాము వాటర్ బాగా హెల్ప్ చేస్తాయి.



రాత్రి వాముని పడుకునే ముందు తీసుకోవాలి. ఇందులో ముందుగా వాముని పొడిలా చేయాలి. తర్వాత ఆ వాముని టీ స్పూన్ కంటే కాస్తా తక్కువ పరిమాణంలో గోరువెచ్చని నీటిలో కలపాలి. బాగా కలిపి ఈ నీటి రాత్రి పడుకునే ముందు తాగాలి. అవసరం అనుకుంటే కొద్దిగా బెల్లం కలిపి తీసుకోవచ్చు.

# నువ్వే నా స్ఫూర్తి..





ప్రీతమ్ జుకల్కర్, సమంత మధ్య ఉండే రిలేషన్ అందరికీ తెలిసిందే. అసలు ప్రీతమ్ వల్లే సమంతకు విడాకులు అయ్యాయ్ అనే రూమర్లు కూడా వచ్చాయి. అయితే ప్రీతమ్ మాత్రం తాను సమంతను ఎప్పుడూ సోదరిభావంతోనే చూశానని, సోదరి అని పిలుస్తాను అంటూ చెప్పుకొచ్చాడు. ఇక సమంత నటిగా 15 ఏళ్లు కంప్లీట్ చేసుకున్న సందర్భంగా ప్రీతమ్ పోస్ట్ వేశాడు.

సమంత ఏ మాయ చేశావే సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. సమంత నటిగా మొదలు పెట్టి 15 ఏళ్లు అవుతోంది. ఈ పదిహేనేళ్ల కెరీర్ మీద సమంత స్టైలీస్ట్ ప్రీతమ్ జుకల్కర్ స్పందించాడు. సమంత, ప్రీతమ్ రిలేషన్ మీద ఒకప్పుడు దారుణమైన విమర్శలు వచ్చాయి. సమంత, నాగ చైతన్య విడిపోవడానికి కారణం కూడా ప్రీతమ్ అని అన్నారు. కానీ చివరకు ప్రీతమ్ నోరు విప్పాడు. నేను సమంతను అక్కా అని సంభోదిస్తాను.. ఈ విషయం చైతన్యకి కూడా తెలుసు.. ఆయన నోరు విప్పకపోవడం బాధగా అనిపించింది అంటూ ప్రీతమ్ నేషనల్ మీడియాతో ముచ్చటించిన సంగతి తెలిసిందే. తాజాగా సమంతపై ప్రీతమ్ పోస్ట్ వేశాడు. ఏ మాయ చేశావే రిలీజ్ అయి 15 ఏళ్లు అయిన సందర్భంగా.. నటిగా సమంతకు 15 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా ప్రీతమ్ వేసిన పోస్ట్ అందరినీ ఆకట్టుకుంటోంది. నువ్వెల్లప్పుడూ నాలో స్ఫూర్తినింపుతావ్.. కేవలం నాకు మాత్రమే కాదు.. చాలా మందికి స్ఫూర్తినిస్తుంటావ్.. నా లైఫ్, కెరీర్‌కు నువ్వే మూలస్థంభం.. నీ జర్నీలో నేను భాగమైనందుకు ఎంతో గర్విస్తుంటాను.. నీకు ఎంత రుణపడి ఉన్నానో.. మాటల్లో చెప్పలేను.. నువ్వింకా ఇలా ఎంతో సాధించాలి.. ఇంకెంతో ముందుకు వెళ్తుండాలని కోరుకుంటున్నాను అని ప్రీతమ్ పోస్ట్ వేశాడు.

ప్రీతమ్ ఒళ్లో కాళ్లు పెట్టుకుని సోఫాలో సమంత పడుకుని ఉన్న ఓ ఫోటో టాలీవుడ్‌ను, సోషల్ మీడియాను షేక్ చేసింది. అదే వీరిద్దరి మొదటి ఫోటో.. అందులో లవ్యూ అని కూడాపెట్టడం.. వారిద్దరి మధ్య ఉన్న సాన్నిహిత్యం గురించి రకరకాలుగా మాట్లాడుకున్నారు. అయితే కొంత సేపటికే ఆ ఫోటోను సమంత డిలీట్ చేసింది. కానీ అంతలోపే జరగాల్సిన నష్టం జరిగింది.



స్టార్ హీరో సూర్యని వివాహం చేసుకున్న నటి జ్యోతిక.. కోవిడ్ పాండమిక్ కి ముందు తన సెకండ్ ఇన్నింగ్స్ ను స్టార్ట్ చేసింది. ఓవైపు సినిమాల్లో నటిస్తూనే, మరోవైపు కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తోంది. హిందీ సినిమాల మీద ఫోకస్ పెట్టి, చెన్నై నుంచి ముంబైకి మకాం మార్చేసింది. ఇప్పటికే 'షైతాన్' చిత్రంతో మంచి విజయం సాధించింది. సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉండే జ్యోతిక.. 'డబ్బా కార్టెల్' ప్రమోషన్స్ లో భాగంగా కొన్ని ఫోటోలను ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ చేసింది. నెటిజన్లు పెట్టే కామెంట్స్ కి తనదైన శైలిలో సమాధానమిచ్చింది.

హీరో సూర్య భార్య, నటి జ్యోతిక గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. గతంలో తెలుగు తమిళంతో పాటు అన్ని ప్రధాన భాషల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో కింగ్ అక్కినేని నాగార్జునతో 'మాస్'.. మెగాస్టార్ చిరంజీవితో 'ఠాగూర్' వంటి సూపర్ హిట్ చిత్రాల్లో హీరోయిన్ గా నటించింది. పెళ్లి తర్వాత కొన్నేళ్లు సినిమాలకు దూరంగా ఉన్నప్పటికీ, ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ లో అదరగొడుతోంది. ప్రస్తుతం పలు క్రేజీ ప్రాజెక్ట్స్ లో నటిస్తోన్న జ్యో.. సోషల్ మీడియాలో నెటిజన్ల కామెంట్లకు రిప్లై ఇచ్చింది.

జ్యోతిక ప్రధాన పాత్రలో నటించిన 'డబ్బా కార్టెల్' వెబ్ మూవీ స్ట్రీమింగ్ కు రెడీ

## నెటిజన్ కొంటె కామెంట్..

అయింది. ప్రమోషన్స్ లో భాగంగా గత కొన్ని రోజులుగా వరుస ఇంటర్వ్యూలు ఇస్తోంది. ఇందులో భాగంగా తన లేటెస్ట్ ఫోటోలను ఇన్స్టాగ్రామ్ లో షేర్ చేసింది. వీటిపై నెటిజన్లు రకరకాల కామెంట్స్ పెడుతున్నారు. "46 ఏళ్ళ వయసులోనూ 16 ఏళ్ళ అమ్మాయిలా కనిపిస్తున్నావ్" అంటూ ఆంధ్రప్రదేశ్ కి చెందిన ఓ అభిమాని కామెంట్ పెట్టాడు. దీనికి జ్యోతిక స్పందిస్తూ హార్ట్ సింబల్ ఎమోజీని పోస్ట్ చేసింది."గత 20 ఏళ్లలో ఇదే బెస్ట్ లుక్" అని మరొకరు కామెంట్ పెట్టగా.. వర్కౌట్ చేయడం, డైట్ ఫాలో అవ్వడం వల్లనే ఇది సాధ్యమైందని జ్యోతిక సమాధానమిచ్చింది. బ్యూటీ సీక్రెట్ ఏంటని ఇంకో నెటిజన్ కామెంట్ పెట్టగా.. ఎల్లప్పుడూ తనను తాను హ్యాపీగా ఉంచుకోవడమే దీనికి కారణమని చెప్పింది. తన భర్త సూర్య కంటే 'డ్రాగన్' హీరో ప్రదీప్ రంగనాథన్, విజయ్ బెటర్ అంటూ ఓ నెటిజన్ ట్రోల్ చేయగా.. ఫన్నీగా ఉందనే అర్థం వచ్చేలా స్మైలీ ఎమోజీని రిప్లైగా పెట్టింది. అయితే ఆ వ్యక్తి వెంటనే తన కామెంట్ ను డిలీట్ చేసాడు. అప్పటికే ఈ కామెంట్స్, జ్యోతిక జవాబులు నెట్టింట వైరల్ గా మారాయి.

సినిమాల విషయానికొస్తే, రీఎంట్రీ తర్వాత జ్యోతిక బాలీవుడ్ మీద ఫోకస్ పెట్టింది. అజయ్ దేవగన్, ఆర్. మాధవన్ లతో కలిసి 'షైతాన్' అనే హారర్ మూవీలో నటించింది. దాదాపు 23 ఏళ్ళ తర్వాత జ్యో చేసిన హిందీ చిత్రమిది. బాక్సాఫీస్ దగ్గర మంచి విజయం సాధించింది. ఆ వెంటనే రాజ్ కుమార్ రావు 'శ్రీకాంత్' సినిమాలో కీలక పాత్ర పోషించి ప్రశంసలు అందుకుంది. ఇక ఆమె ప్రధాన పాత్రలో రూపొందిన 'డబ్బా కార్టెల్' మూవీ ప్రముఖ ఓటీటీ ఫ్లాట్ ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో ఫిబ్రవరి 28వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఇందులో సీనియర్ నటి షబానా అజ్మీ, 'అర్జున్ రెడ్డి' హీరోయిన్ షాలిని పాండే ఇతర పాత్రల్లో నటించారు.



టాలీవుడ్ హీరో నితిన్ బ్లాక్ బస్టర్ కొట్టి చాలా కాలమైంది. 'చెక్' 'మాస్ట్రో' 'మాచర్ల నియోజకవర్గం' 'ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్' వంటి చిత్రాలు బాక్సాఫీస్ దగ్గర ఫెయిల్ అయ్యాయి. దీంతో ఈసారి ఎలాగైనా సక్సెస్ ట్రాక్ ఎక్కాలని గట్టిగా ఫిక్స్ అయిన నితిన్.. ఇప్పుడు శ్రీలీలతో కలిసి 'రాబిన్ హుడ్' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అవుతున్నాడు. మార్చి నెలాఖరున ఈ సినిమా రిలీజ్ కానుంది. తాజాగా మేకర్స్ ఓ ఫన్నీ మేకింగ్ వీడియోని పంచుకున్నారు.

నితిన్, శ్రీలీల హీరో హీరోయిన్లుగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'రాబిన్ హుడ్'. 'ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్' తర్వాత వీరిద్దరూ జంటగా నటిస్తున్న సినిమా ఇది. వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కుతోంది. ఇప్పటికే దాదాపుగా షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం.. మార్చి 28న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో మహా శివరాత్రి సందర్భంగా చిత్ర యూనిట్ ఓ మేకింగ్ వీడియోని సోషల్ మీడియాలో షేర్ చేసారు.

'రాబిన్‌హుడ్' తెరవెనుక ఉన్న జరిగిన సన్నివేశాలను చూపించే ఈ మేకింగ్ వీడియో ఆకట్టుకుంటోంది. ఎంతో ఉత్సాహంగా, సందడి వాతావరణంలో ఈ షూటింగ్ జరిగినట్లు తెలుస్తోంది. నటీనటులు, టెక్నిషియన్స్ మధ్య ఎలాంటి స్ట్రాంగ్ బాండింగ్ ఉందనేది కూడా ఈ

## ఆస్కార్ అవార్డ్ మీదే కన్నేసిందిగా!

వీడియోలో కనిపిస్తోంది. సెట్‌లో ఒకరు మీద ఒకరు జోకులు వేసుకుంటూ, ఎంజాయ్ చేస్తూ షూట్ చేసినట్లుగా అర్థమవుతోంది. ఈ సందర్భంగా "నాకు ఆస్కార్ రావాలి" అని శ్రీలీల ఫన్నీగా అనడమే కాదు.. మైక్ తీసుకొని పాట పాడటాన్ని కూడా మనం చూడొచ్చు. దీనికి నెటిజన్లు స్పందిస్తూ.. శ్రీలీల ఆస్కార్ అవార్డ్ మీదే కన్నేసిందిగా అంటూ ఫన్నీ కామెంట్స్ పెడుతున్నారు.

అలానే "సాంగ్ చాలా బాగుంది, మిగిలింది ఏమీ లేదు" అంటూ శ్రీలీలను నితిన్ ఎగతాళి చేయడాన్ని.. బాతు డ్యాన్స్ అని కొరియోగ్రఫీపై కామెంట్స్ చేయడాన్ని ఈ వీడియోలో చూపించారు. "ఇది జస్ట్ బిగినింగ్ మాత్రమే అని.. థియేటర్లలో ఎంటర్టైనింగ్ అడ్వెంచర్ ప్రారంభం కావడానికి ఇంకా 30 రోజులు మాత్రమే ఉంది" అని మేకర్స్ పేర్కొన్నారు. ఓ యాక్షన్ అడ్వెంచర్ హీస్ట్ కామెడీగా 'రాబిన్‌హుడ్' సినిమా రూపొందుతోంది. ఇందులో నితిన్ ధనవంతులను దోచుకునే హనీసింగ్ గా కనిపిస్తే.. ధనవంతురా లైన యువతిగా శ్రీలీల కనిపించనుంది. ఇందులో రాజేంద్ర ప్రసాద్, వెన్నెల కిషోర్. మైమ్ గోపీ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. టీజర్ సినిమాపై ఇంట్రెస్ట్ కలిగించింది. దీనికి జివి ప్రకాష్ కుమార్ సంగీతం సమకూర్చారు. కోటి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవి శంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఐదేళ్ల తర్వాత 'రాబిన్ హుడ్' ఎలాంటి సక్సెస్ సాధిస్తుందో చూడాలి.

## ఈ టాలెంట్ కూడా ఉందా?

హీరో రామ్ ప్రస్తుతం కెరీర్‌లో కాస్త వెనుక పడ్డాడనే చెప్పుకోవచ్చు. సరైన హిట్టు కొట్టి చాలా కాలమే అవుతుంది. మాస్ ఇమేజ్ కోసం పరితపిస్తూ ఇన్నేళ్లు కష్టపడ్డ రామ్.. ఇప్పుడు రూట్ మార్చినట్టుగా కనిపిస్తోంది. మహేష్ బాబు. పి దర్శకత్వంలో ఓ ఫీల్ గుడ్ రొమాంటిక్ మూవీని చేస్తున్నాడు. స్కంధ తరువాత రామ్ మీద ఎన్ని రకాల విమర్శలు వచ్చాయో అందరికీ తెలిసిందే. ఇక ఇప్పుడు తనకు సూట్ అయ్యే కథలతో రామ్ రాబోతోన్నాడనిపిస్తోంది.

హీరో రామ్ ప్రస్తుతం రూట్ మార్చాడు. రామ్‌కి లేడీస్‌లో ఉన్న ఫాలోయింగ్ అందరికీ తెలిసిందే. చాక్లెట్ బాయ్ ఇమేజ్‌గా రామ్‌కి ఉన్న ఫాలోయింగ్‌కు భిన్నంగా ప్రయత్నాలు చేస్తూ వచ్చాడు. కెరీర్‌లో మాస్ ఇమేజ్ కోసం కూడా రామ్ ప్రయత్నించాడు. ఈ క్రమంలోనే బోయపాటి శ్రీనుతో కలిసి స్కంధ మూవీని చేశాడు. ఇది ట్రోలింగ్ మెటీరియల్‌గా మిగిలింది. అయితే పెట్టిన డబ్బులు కూడా వచ్చినట్టుగా తెలుస్తోంది. ఇక ఈ మూవీకి సీక్వెల్ ఉంటుందని అప్పట్లోనే ప్రకటించారు. స్కంధ 2 వస్తుందా? లేదా? అన్నది పక్కన పెడితే.. ఇప్పుడు మాత్రం రామ్ పూర్తిగా మారిపోయాడు. కూల్ లుక్స్‌లో కనిపిస్తున్నాడు. ఓ పది, పదిహేనేళ్లు వెనక్కి వెళ్లినట్టుగా అనిపిస్తోంది. కాలేజ్, లవ్ అంటూ మళ్లీ వెనక్కి వెళ్లినట్టుగా ఉన్నాడు. ప్రస్తుతం రామ్ లుక్స్ చూస్తేనే మంచి రొమాంటిక్ లవ్ స్టోరీని చేస్తున్నాడని అర్థం అవుతోంది. రీసెంట్‌గానే పాలిటెక్నిక్ కాలేజ్‌లో షూట్ చేసిన సంగతి తెలిసిందే.

రాజమండ్రి పరిసర ప్రాంతాల్లోనూ ఈ మూవీ షూటింగ్ జరుగుతోంది. రీసెంట్‌గా ఏపీ మినిస్టర్ కందుల దుర్గేశ్ కూడా రామ్‌ను మర్యాదపూర్వకంగా సెట్‌లో కలిశాడన్న సంగతి తెలిసిందే. ఇక ఈ మూవీకి సంబంధించిన ఓ వార్త కూడా ఇప్పుడు చక్కర్లు కొడుతోంది. రామ్ ప్రస్తుతం తన పెన్ను కదిలించాడు. హీరోలు పాటలు పాడటం సహజంగా మారింది. కానీ హీరో పాటలు రాయడం అన్నిసార్లు కుదరదు. మరీ ముఖ్యంగా తెలుగులో అయితే ఇలాంటివి జరగదు.

ప్రస్తుతం రామ్.. తన కొత్త చిత్రానికి ఓ లవ్ సాంగ్‌ను రాశారట. ఈ మేరకు రామ్ కొత్త చిత్రానికి సంబంధించిన ఈ అప్డేట్ నెట్టింట్లో వైరల్ అవుతోంది. మరి రామ్ రాసిన ఆ లిరిక్స్, పాట ఎలా ఉంటుందో అని అంతా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రాని మైత్రీ మూవీస్ గ్రాండ్‌గా నిర్మిస్తోంది. ఈ చిత్రంలో రామ్ సరసన భాగ్య శ్రీ నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం ఇదే ఏడాదిలో ఆడియెన్స్ ముందుకు రానుంది.



## ఆయన రూపమే గుర్తుకు వస్తుంది



మంచు మోహన్ బాబు సమర్పణలో, ఆయన పెద్ద కొడుకు మంచు విష్ణు హీరోగా నటిస్తోన్న తాజా చిత్రం 'కన్నప్ప'. ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించిన ఈ ఎపిక్ హిస్టారికల్ డ్రామా ఏప్రిల్ 25న రిలీజ్ కానుంది. ప్రమోషన్స్ లో భాగంగా తాజాగా ముంబైలో ఈవెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షయ్ కుమార్ ను ఉద్దేశించి విష్ణు కీలక వ్యాఖ్యలు చేసారు. మంచు విష్ణు హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'కన్నప్ప'. ఇందులో రెబల్ స్టార్ ప్రభాస్ రుద్ర అనే పవర్ ఫుల్ పాత్రలో నటిస్తుండగా.. శివుడి పాత్రను బాలీవుడ్ యాక్టర్ అక్షయ్ కుమార్ పోషించాడు. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ ఈ సినిమాపై జనాల్లో ఆసక్తిని కలిగించింది. 'శివా శివా శంకరా' పాట బాగా వైరల్ అయింది. విష్ణు కెరీర్ కు కీలకమైన సినిమా కావడంతో తెలుగులోనే కాకుండా ఇతర భాషల్లోనూ దూకుడుగా ప్రమోషన్స్ చేస్తున్నారు. తాజాగా ముంబైలో ఓ ఈవెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షయ్ కుమార్‌పై విష్ణు ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.

'కన్నప్ప' మూవీ హిందీ ఈవెంట్ కు మంచు విష్ణుతో పాటుగా అక్షయ్ కుమార్, సీనియర్ నటి మధుబాల హాజరయ్యారు. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ "అక్షయ్ కుమార్ తో ఇంతకముందు నాకు పర్సనల్ రిలేషన్ షిప్ లేదు. కానీ ఇలాంటి గొప్ప మనిషిని కలిసినందుకు నేను గ్రేట్ ఫుల్ గా ఫీల్ అవుతున్నా. ఒక యాక్టర్ గా నేను ఆయన ముందు చాలా చిన్నవాడిని. సెట్స్ లో నేను ఆయన్నుంచి చాలా నేర్చుకున్నాను. ఇండియాలోని సూపర్ స్టార్స్ లో ఆయనొకరు. క్రమశిక్షణ, సినిమా పట్ల ఉన్న అంకితభావమే అక్షయ్ ను సూపర్ స్టార్ ని చేశాయని అనుకుంటున్నాను" అని అన్నారు.

"ఈ తరంలో శివుడి గురించి ఎవరు ఆలోచించినా అక్షయ్ కుమార్ రూపమే ముందుగా గుర్తుకు వస్తుందని నేను కాన్ఫిడెంట్ గా చెబుతున్నా. ఆయన ఆ పాత్రను అంత అద్భుతంగా పోషించాడు" అని మంచు విష్ణు తెలిపారు. తాను మోహన్ బాబు కొడుకునని చెప్పడానికి గర్వపడతానని, ఆయన లేకపోతే తానొక యాక్టర్ అయ్యేవాడిని కాదని అన్నారు. తన తండ్రి కారణంగానే అక్షయ్ కుమార్ ఈ చిత్రంలో నటించాడని చెప్పారు. కన్నప్ప సినిమాలో నటించిన ప్రతి ఒక్కరూ వంద శాతం వారి పాత్రలకు న్యాయం చేశారు.. మోహన్ లాల్, ప్రభాస్ అందరూ ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారని విష్ణు చెప్పుకొచ్చారు.

'కన్నప్ప' ఆఫర్ ను రెండు సార్లు రిజెక్ట్ చేసినట్లు అక్షయ్ కుమార్ చెప్పారు. మోహన్ బాబు, విష్ణు తనకు ఎన్నోసార్లు కాల్ చేశారని, కానీ బిజీగా ఉండడంతో మాట్లాడలేకపోయానని చెప్పారు. అయితే ఇద్దరూ తన ఆఫీసుకు వచ్చి కలిసి మాట్లాడిన వెంటనే ఓకే చెప్పానని, విష్ణు మాటల్లో నిజాయతీ కనిపించిందని అక్షయ్ అన్నారు. మార్చి 1న అన్ని భాషల్లోనూ టీజర్ రిలీజ్ అవుతుందని ప్రకటించారు.

ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో 'కన్నప్ప' సినిమా తెరకెక్కుతోంది. ఇందులో విష్ణు సరసన ప్రీతి ముకుందన్ హీరోయిన్ గా నటిస్తోంది. మోహన్ లాల్, కాజల్ అగర్వాల్, శరత్ కుమార్, మంచు మెహన్ బాబు, దేవరాజ్ ఇతర పాత్రల్లో కనిపించనున్నారు. ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ లో మంచు విష్ణు భారీ బడ్జెట్ తో ఈ పాన్ ఇండియా చిత్రాన్ని నిర్మించారు. ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా విడుదల కానుంది.

## గుడ్ బ్యాడ్ అగ్లీ టీజర్ ముహూర్తం ఫిక్స్

అజిత్ పట్టుదల చిత్రం బాక్సా ఫీస్ వద్ద బోల్తా కొట్టింది. అజిత్ పడిన కష్టం అంతా కూడా వృథా అయింది. పట్టుదల సినిమాకు మిక్స్ టాక్ వచ్చింది. ఇక కోలీవుడ్‌లోనూ చెప్పుకోదగ్గ కలెక్షన్స్ రాలేదు. ఇక అజిత్ ఇప్పుడు గుడ్ బ్యాడ్ అగ్లీ అనే సినిమాతో ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నాడు. ఏప్రిల్ నెలలో ఈ చిత్రాన్ని విడుదల చేయబోతోన్నారు. ఈ క్రమంలో చిత్రయూనిట్ టీజర్ అప్డేట్ వచ్చింది. అజిత్ ప్రస్తుతం గుడ్ బ్యాడ్ అగ్లీ మూవీతో ఆడియెన్స్ ముందుకు రాబోతో న్నాడు. ఫిబ్రవరిలో అజిత్ పట్టుదల అంటూ ఆడియెన్స్ ముందుకు వచ్చాడు. కానీ ఈ మూవీ అంతగా హిట్టు కాలేదు. ఆడియెన్స్ నుంచి మిశ్రమ స్పందన రావడంతో బాక్సా ఫీస్ వద్ద పెద్దగా వసూళ్లను రాబట్టలేదు. ఇక కోలీవుడ్‌లోనూ పట్టుదల మూవీకి అంతగా కలెక్షన్స్ రాలేదు. ఇక ఇప్పుడు అజిత్ ఇంకో మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతో న్నాడు. ఏప్రిల్ 10న అజిత్ గుడ్ బ్యాడ్ అగ్లీ మూవీ రాబోతోంది. ఏప్రిల్ 10న రాబోతోన్న ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ అప్డేట్ ఇచ్చారు. రేపు (ఫిబ్రవరి 28) సాయంత్రం టీజర్‌ను రిలీజ్ చేయబోతోన్నట్టుగా ప్రకటించారు. శుక్రవారం సాయంత్రం 7 గంటల 3 నిమిషాలకు ముహూర్తం ఫిక్స్ చేసినట్టుగా చిత్రయూనిట్ ప్రకటించింది. మరి ఈ టీజర్‌ను పట్టే సినిమా మీద అందరికీ ఓ అంచనా ఏర్పడుతుంది.



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,